అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
శనివారం 20 మే 2023

స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌ను పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని యాతవాకిళ్ల గ్రామపంచాయతీలో జరుగుతున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమం పనులను శుక్రవారం ఎంపీడీవో మామిడిజానకిరాములు పరిశీలించారు. అనంతరం సర్పంచ్ కోలాహలం లక్ష్మీనర్సింహా రాజుతో కలిసి పల్లె దవాఖాన ఏర్పాటు చేసే స్థలాన్ని పరిశీలించారు. వీరి వెంట మెడికల్ ఆఫీసర్ సుధాకర్, పంచాయతీ కార్యదర్శి నరేష్, ఏఎన్ఎంలు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.





ఉష్ణోగ్రతలు

	గరిష్ట	కనిష్ట
నల్లగొండ	42.4°	30.3°
సూర్యాపేట	44.8°	33.3°
యాదాద్రిభువనగిరి	43.1°	31.5°

2024 లో మోడీని ఓడించి తీరుతాం

- ఆదర్శమైన కమ్యూనిస్టు సుందరయ్య : బి. వెంకట్
- ఎన్నికల్లో పోటీ చేయడం ఖాయం : టి. సాగర్
- చట్టసభల్లో వామపక్షాలు అవసరం : జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని 2024 లో ఓడించి తీరుతామని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు. సుందరయ్య వర్ధంతి సందర్భంగా శుక్రవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం ఈదులగూడెంలోని సుందరయ్య విగ్రహానికి బైక్ ర్యాలీ ద్వారా వెళ్లి పూలమాలలు వేసి నివాళులర్పించి పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎస్‌వీ గార్డెన్‌లో ఏర్పాటుచేసిన సుందరయ్య 38వ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వానికి పతనం ప్రారంభమైందని చెప్పారు. ప్రజాధనాన్ని లూటీ చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధమయ్యారన్నారు. పేద ప్రజలపై భారాలు మోపుతూ కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ దేశ సంపదను దోచిపెడుతున్నాడని విమర్శించారు. అబద్ధాలు చెబుతూ మోడీ దేశ ప్రజలను మోసం చేస్తున్నారని, ఆ విషయాన్ని ప్రజలు ఇప్పుడు గ్రహించారని తెలిపారు. దేశంలో కమ్యూనిస్టులు సూచించిన విధానాలే పార్టీలో అమలు చేస్తూ అధికారంలోకి వస్తున్నాయన్నారు. ఆదర్శనీయమైన కమ్యూనిస్టుగా సుందరయ్య నిలిచారని ప్రపంచానికి ఆయన ఆదర్శంగా ఉన్నారని కొనియాడారు. నిరాడంబర జీవితాన్ని గడిపి దోపిడీకి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేశారన్నారు. దక్షిణ భారతదేశంలో కమిటీ నిర్మాణానికి కృషి చేశారని చెప్పారు. విప్లవ పోరాటాన్ని సుందరయ్య సాగించాలని పార్టీ నిర్మాణంపైన ఎక్కువ దృష్టి సాధించి కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి పాటుపడ్డారన్నారు. కష్టాల్లో కమ్యూనిస్టు ఉన్నప్పుడు ఎలా అధిగమించాలో కార్యకర్తలకు సుందరయ్య నేర్పించాలని గుర్తు చేశారు. కుటుంబం నుంచి మొదట ఉద్యమాన్ని ప్రారంభించిన సుందరయ్య అంటరానితనం దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు సాగించారన్నారు. ఆయన చూపిన మార్గాన్ని కార్యకర్తలు ఆచరించాలని సూచించారు. రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ మాట్లాడుతూ పోరాటాల గడ్డగా పేరుగాంచిన మిర్యాలగూడలో రానున్న ఎన్నికల్లో పోటీ చేయడం ఖాయమని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు కార్యకర్తలు కృషి చేయాలని గ్రామీణ స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాలన్నారు. ప్రజల పక్షాన నిలబడి కమ్యూనిస్టులు అసెంబ్లీకి వెళ్లాల్సిన అవసరం ఉందని, దానికోసం కార్యకర్తలు సైనికులుగా పనిచేసి కమ్యూనిస్టు నాయకులను గెలిపించి అసెంబ్లీకి పంపాలన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ చట్టసభల్లో కమ్యూనిస్టుల అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. విద్యార్థులు, నిరుద్యోగులు, మేధావులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉండాలని కోరుకుంటున్నారని చెప్పారు. రానున్న ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని, గ్రామ స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని, ఉద్యమాన్ని బలోపేతం చేయాలన్నారు. ప్రజా సమస్యలను వెలికి తీసి ఉద్యమాలతో అధికారులు పాలకుల దృష్టికి తీసుకెళ్లాలని, వాటి పరిష్కారం కోసం శాయ శక్తుల కృషి చేయాన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జగదీష్ చంద్ర, మూడవత్ రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భావండ్ల పాండు, పాదూరి శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, రేమిడాల పరశురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, తిరుపతి రామ్మూర్తి, పోలేబోయిన వరలక్ష్మీ, అయూబ్, రొండి శ్రీనివాస్, అంకెపాక సైదులు, మచ్చ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బి.వెంకట్

రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు అందేలా చూడాలి

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల చట్టాలు అమ్మకాలపై, డీలర్లు, రిటైల్ డీలర్లు, పీఏసీఎస్, ఏఆర్ ఎస్‌కేలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వానాకాలం-2023 సీజన్ సూర్యాపేట జిల్లాలోని రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు సరఫరా చేసేందుకు ఎరువుల దుకాణాలలో, పీఏసీఎస్‌లలో ఎరువుల లభ్యత, మార్క్‌ఫెడ్ గోడౌన్‌లోఎరువుల నిల్వలు, టేక్ పాయింట్ నుండి జిల్లాకు కేటాయించిన ఎరువుల గురించి కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో వానాకాలం 20 23 పంటలకు సరిపడా అన్ని విత్తనాలు, ఎరువులు పురుగుమందులు అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. టాస్క్‌ఫోర్స్ టీం ద్వారా అన్ని విత్తన, ఎరువులు , పురుగుమందుల దుకాణాలలో తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. రిటైల్ డీలర్లు అందరూ పీఓఎస్ మోషన్ ద్వారానే ఎరువులను విక్రయించాలన్నారు. లేనిపక్షంలో చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు సంబంధించిన ఏ విషయంలోనైనా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని, రైతులకు చిన్న ఇబ్బంది జరిగిన చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు. జిల్లాలో నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. డీఎస్పీ నాగభూషణం మాట్లాడుతూ రైతులకు మేలు చేసే విధంగా పనిచేయాలన్నారు. అందరిపై నిఘా ఏర్పాటు చేశామన్నారు. నకిలీ విత్తనాలనేవి లేకుండా చర్యలు తీసుకోవడంలో భాగంగా ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ కమిటీ తనిఖీలు చేపడతాయన్నారు. ప్రతి ఫర్టిలైజర్ షాపులలో తనిఖీలు చేసి స్టాకు రికార్డులను పరిశీలిస్తామని నకిలీ విత్తనాలు అమ్మేవారిని గుర్తించి వారిపై చట్టపరంగా పీడియాక్ట్ నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రామారావునాయక్, డీఎం మార్క్‌ఫెడ్ జ్యోతి, డీఎంఆగ్రోస్, ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారులు, ఫెర్టిలైజర్స్ కంపెనీ ప్రతినిధులు, రాష్ట్ర హోల్‌సేల్ డీలర్లు, జిల్లా హోల్‌సేల్ డీలర్లు, పీఏసీఎస్, ఏఆర్ స్కేలు, రిటైల్ డీలర్లు, సిబ్బంది పాల్గొన్నారు

బీజేపీ మతోన్మాద కుట్రలు చెల్లవు

- వామపక్ష రాజకీయాలే దేశానికి రక్ష
- సీపీఐ(ఎం) యాదాద్రి జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం



దేశంలో బీజేపీ మతోన్మాద కుట్రలు ఇక చెల్లవని సీపీఐ(ఎం)యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వామపక్ష రాజకీయాలే దేశానికి రక్ష అన్నారు. బిజెపి పతనం ప్రారంభానికి కర్ణాటక ఎన్నికల ఫలితాలే ఉదాహరణ అన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఇవే ఫలితాలు రానున్నాయన్నారు. లౌకిక భారతదేశంలో హిందువులు ,ముస్లింలు, క్రైస్తవులు తదితర మతాలకు చెందిన ప్రజలు 11 వందల యేండ్ల నుంచి శాంతియుతంగా సహజీవనం గడుపుతున్నారన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ దేశ ప్రజల మధ్య మత వైశాల్యాలు సృష్టించి అశాంతికి కారకులయ్యారన్నారు. 2014 ముందు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ బలహీన పడడం వల్లే బీజేపీకి కలిసి వచ్చిందన్నారు. దేశ రాజ్యాంగం మీద గౌరవం లేని బీజేపీ మత రాజ్యాంగ మార్చేందుకు కుట్రలు చేసిందన్నారు. లౌకిక భావాలు కలిగిన దేశ ప్రజలు బిజెపి మత రాజకీయాలను నిలవరిస్తారన్నారు. యువకులు వామపక్ష పార్టీలోకి రావాలన్నారు. వేసవి ఎండలు గ్రామీణ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. ఉపసమన చర్యలు చేపట్టకపోవడంతో పిట్టల్లా చనిపోతున్నారన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ఉదయం 11 గంటల లోపే పని ముగించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సిబ్బంది వేసవి తట్టుకునేందుకు సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ఇంటింటికి తిరిగి ఓఆర్ఎస్ పంపిణీ చేయాలన్నారు. గ్రామపంచాయతీలు గ్రామాల్లోని ప్రధాన కూడళ్ళ వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. సంచార వైద్యం అందజేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు గుంటోజు శ్రీనివాస్ చారి, మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, మండల కమిటీ సభ్యులు చింతకాయల నరసింహ, నాయకులు పిట్ట రాములు, బొడ్డుపల్లి లాలయ్య తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజలకు సకాలంలో అందించాలి



నవతెలంగాణ-భువనగిరిరూరల్

ప్రభుత్వం అందించే సంక్షేమ అభివృద్ధి పనులు ప్రజలకు సకాలంలో అందించాలని ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని స్టేట్ ఛాంబర్‌లో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి తో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో శాఖల వారీగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె జిల్లాలో ఎస్సీ, బీసీ, మైనారిటీ, ట్రైబల్ వెల్ఫేర్ శాఖలతో సమీక్షిస్తూ హాస్టల్స్‌లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. 2023-24 అకాడమిక్ సవంత్సరం మొదలవుతున్నందున సంక్షేమ హాస్టల్స్‌లో, గురుకుల పాఠశాలలో అవసరమైన సదుపాయాలు కల్పించి పిల్లలకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. జిల్లాలో గురుకులాలు మంచిగా నడుస్తున్నాయని, వారిహాజరు శాతం , ఫలితాలు కూడా చాలా బాగున్నాయన్నారు. సర్వేల్ పాఠశాల తరువాత రాజాపేట లోని ఎస్సి గురుకుల పాఠశాల పేరు గాంచిందన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా నకిలీ విత్తనాలను అమ్మకుండా అమ్మిన వారి పై కేసులు పెట్టాలని ఆదేశించారు. రైతుబంధు ఎంతమంది ఉన్నారో రైతు బీమా కూడా అంత మంది ఉండేలా అవగాహనా కల్పించి ఎన్రోల్ చేయించాలని అన్నారు. జిల్లాలో పంట నష్టపోయిన రైతుల వివరాలు రైతు వేదిక నోటీస్ బోర్డులో పెట్టాలని , వారికి డబ్బులు కూడా ప్రభుత్వం త్వరలో జమ చేస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో లారీలో వచ్చే ధాన్యంను మిల్లులో అన్లోడ్ చేయించి, రైతు వివరాలు ఎప్పటికపుడు ఆన్లైన్ లో నమోదు చేసి, వారి ఖాతాలో డబ్బులు జమ అయ్యేలా చూడాలని అన్నారు. గొర్ల కాపర్లకు లక్షా 30 వేల సబ్సిడీ ఇస్తున్నారని వారికి అవగాహన కల్పించాలన్నారు. మున్సిపాలిటీలలో మిషన్ భగీరథ నీరు ప్రజలకు సకాలంలో వచ్చేలా చూడాలని కోరారు. జిల్లాలో అంగన్వాడీ సెంటర్లలో ఖాళీగా ఉన్న పోస్టులకు వెంటనే కలెక్టర్ అనుమతితో నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. జిల్లాలో పాఠశాలలలో అకడమిక్ ఇయర్ లో పిల్లలకు బుక్స్, యూనిఫార్స్ సకాలంలో అందజేయాలన్నారు. జిల్లా విద్య శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాకు ఇప్పటికి సుమారుగా 3 లక్షల 50 వేళ పాఠ్య పుస్తకాలు రావల్సిందిగా 2 లక్షల 46, వేల పుస్తకాలు వచ్చాయని తెలుపగా వాటిని పాఠశాలలకు సకాలంలో పిల్లలకు అందేలా చూడాలని తెలిపారు. ప్రజాదర్బార్ లో వచ్చే దరఖాస్తులు ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని అన్ని శాఖల జిల్లా అధికారులకు ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



అకాడమిక్ కార్యకలాపాలను సమాజానికి నిరంతరం నివేదించాలి

- ఎంజీయూ ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

విశ్వవిద్యాలయ అకాడమిక్ కార్యకలాపాలను సమాజానికి నివేదించే నిరంతర ప్రక్రియగా కొనసాగాలని ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ న్యూస్ లెటర్‌ను ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి తన కార్యాలయంలో విడుదల చేశారు. విశ్వవిద్యాలయం కార్యకలాపాలను సమాజానికి తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. న్యూస్ లెటర్‌ను ఒక మాధ్యమంగా సమాజానికి మన కార్యకలాపాలను నివేదించాలని, ఈ అనుసంధాన ప్రక్రియ నిరంతరం కొనసాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు, ఓఎస్‌డి ఆచార్య అల్వాల రవి, పాలకమండలి సభ్యులు డాక్టర్ ఆకుల రవి, ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ కొప్పుల అంజిరెడ్డి, డాక్టర్ కౌతా శ్రీదేవి, న్యూస్ లెటర్ కమిటీ చైర్మన్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. అరుణ ప్రియ, రవీందర్‌రెడ్డి, డాక్టర్ బిక్షమయ్య, డాక్టర్ శ్రవణ్ శ్రీరామ్, డాక్టర్ లక్ష్మీప్రభ, డాక్టర్ స్వప్న పాల్గొన్నారు.

ప్రయివేట్ ఆస్పత్రిలో కీచక డాక్టర్

- రిసెప్షనిస్టని గర్భవతి చేసి డబ్బులిచ్చేందుకు యత్నం
- విషయం బటయకు రాకుండా రంగంలోకి కాంగ్రెస్ నేత..!
- ఆలస్యంగా నల్లగొండలో వెలుగుచూసిన వైనం

నవతెలంగాణ-నల్లగొండ

కుటుంబ పోషణకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగం చేసే మహిళల పట్ల కొంతమంది కీచక మగాళ్ల ప్రవర్తన అత్యంత దారుణంగా ఉంది. ఇప్పటికే చాలా సందర్భాల్లో అలాంటి సంఘటనలు అనేకం వెలుగులోకి వచ్చాయి. సరిగ్గా అలాంటి ఘటనే తాజాగా నల్లగొండలో శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో కీచక డాక్టర్ అక్కడే రిసెప్షనిస్టా పనిచేస్తున్న యువతికి మాయమాటలు చెప్పి లోబర్చుకున్నట్లు సమాచారం. దాని ఫలితంగా ఆమె గర్భం దాల్చినట్లు సమాచారం. అయితే గర్భం రావడానికి కారణం నువ్వే అంటూ, పెళ్లి చేసుకోవాలని ఆ డాక్టర్పై యువతి ఒత్తిడి చేయడం ప్రారంభించడంతో సదరు డాక్టర్ నిరాకరించినట్లు సమాచారం. దీంతో ఈనెల 12న యువతి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి సిద్ధమైంది. ఈ క్రమంలో అప్రమత్తమైన డాక్టరు ఈ విషయం ఎట్టి పరిస్థితుల్లో బయటికి తెలియకుండా ఉండాలని దానికోసం రూ.50 లక్షల ఆఫర్ చేసినట్లు వినికిడి. కానీ, ఆ యువతి కోటి రూపాయలు డిమాండ్ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ భేరసారాలు నడిపించడం విషయము బయటకు రాకుండా చూసేందుకు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ మాజీ ప్రజాప్రతినిధి రంగంలోకి దిగినట్లు తెలిసింది. సమాజంలో గౌరవప్రదమైన వృత్తిలో ఉన్న వైద్యులు ఇలాంటి నీచమైన పనులకు వడగట్టడం.. చేసిన తప్పులను సరిదిద్దుకోకుండా డబ్బులు ఇచ్చి తప్పును సరి చేసుకోవాలని చూడడం వారి వక్రబుద్ధికి నిదర్శనం.

పారిశుధ్య వారోత్సవాలు ప్రారంభం



తిరుమలగిరి :తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో మున్సిపల్ చైర్మెన్ పోతరాజు రజిని రాజశేఖర్ ఆదేశాల మేరకు పారిశుధ్యవారోత్సవాలను ఈనెల 19 నుండి 27వ తేదీ వరకు నిర్వహిస్తామని మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కమిషనర్ దండు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధి ఎనిమిదో వార్డు అనంతారం,9వ వార్డు నందాపురంలో పారిశుధ్య పనులు శానిటేషన్ సిబ్బంది ద్వారా చేయించారు. మురికి కాలువలు శుభ్రపర్చడం, కంపచెట్లు తొలగించడం వంటి పనులు చేయించారు. ఈ కార్యక్రమంలో ఎనిమిదో వార్డు కౌన్సిలర్ చాగంటి అనసూయ,9వ వార్డు కౌన్సిలర్ కన్నెబోయిన రేణుక, 8వ వార్డు ఆఫీసర్ మన్సూర్‌అలీ, 9వ వార్డు ఆఫీసర్ ఎర్రసోమయ్య, వార్డు ఆఫీసర్స్, మేనేజర్ బుచ్చిబాబు శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్, మున్సిపల్ సిబ్బంది,పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

కులాంతర వివాహం చేసుకున్న జంటకు రక్షణ కల్పించాలి



నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం శిరసనగండ్ల గ్రామంలో దళిత యువకుడు దోరేపల్లి రాజబాబు, అదే గ్రామానికి చెందిన రజక సామాజిక వర్గానికి చెందిన కంభంపాటి శిరీషలకు రక్షణ కల్పించాలని, దళిత వాడపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కేవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను అన్నారు. శుక్రవారం దళిత సంఘాల ఆధ్వర్యంలో సిరసనగండ్ల గ్రామాన్ని పరిశీలించి బాధితులను పరామర్శించి మాట్లాడారు. గత మూడు సంవత్సరాలుగా రాజబాబు, శిరీష ప్రేమించుకొని మేజర్లు కావడంతో మూడు రోజుల క్రితం పెళ్లి చేసుకున్నారని తెలిపారు. వీరికి రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీని, డీఎస్పీని ఆశ్రయించినట్టు తెలిపారు. స్టేషన్ పరిధిలో బాధితులు ఉండగానే అమ్మాయి తల్లిదండ్రులు గ్రామంలోని తమ కులస్తులతో కలిసి గురువారం రాత్రి దళితులపై విరుచుకుపడి, ఇండ్లపై రాళ్లు వేయడం దారుణమన్నారు. కులం పేరుతో మహిళలను బండ బూతులు తిట్టి భయభ్రాంతులకు గురి చేశారని పేర్కొన్నారు. మా ఇంటి బిడ్డలని చేసుకుంటారా మీకెంత ధైర్యం అంటూ భయభ్రాంతులకు గురి చేశారని ఆరోపించారు. మీ అంతు చూస్తామంటూ హెచ్చరిస్తూ హత్యచేసి 20 లక్షలైనా ఖర్చు పెట్టుకుంటానని, కాలనీలో అందరినీ బెదిరించారని, దళితులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సిరసనగండ్ల దళితులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో న్యాయం జరిగే వరకు పోరాటం చెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పోలేరవి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బొజ్జ చిన్న మాదిగ, కేవీపీస్ జిల్లా నాయకులు కందుకూరి కోటేష్, దొంతాల నాగార్జున, దోరెపల్లి మల్లయ్య, వింజమూరు శివ, సర్పంచ్ దోరెపల్లి సైదమ్మ అంజయ్య, శ్రీరాములు, వెంకటయ్య, శంకర్, బాష్పాక రాజయ్య, లింగయ్య, నరేష్, నగేష్, దోరేపల్లి చిన్న వెంకులు, నాగరాజు, అశోక్, శంకరయ్య, ఎర్రయ్య, లక్ష్మమ్మ, సునీత పాల్గొన్నారు.

50 వేల కంటే మెజార్టీ తగ్గితే రాజకీయాల నుండి తప్పుకుంటా

- సెప్టెంబర్ నెలలో ఎన్నికల నోటిఫికేషన్
- నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

వచ్చే ఎన్నికల్లో 50 వేల మెజార్టీ కన్నా ఒక్క ఓటు తగినా రాజకీయాల నుండి తప్పుకుంటానని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఘాటుగా అన్నారు. శుక్రవారం పట్టణంలోని గునుగుంట్ల అప్పయ్య ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలో ప్రతి 100 ఓటర్లకు ఒక బూతు కన్వీనర్‌ని ఏర్పాటు చేసి వారిని వారానికి ఒకసారి కలవాలని సూచించారు. వారి సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సెప్టెంబర్ నెలలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలోనే కోదాడ అభివృద్ధి జరిగిందన్నారు. కోదాడలో ఇప్పుడు మొత్తం స్యాండ్, ల్యాండ్‌మైన్స్,వైన్స్ అంతే కాకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్తగా మట్టిటాక్స్ వసూలు చేస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గ ప్రజలే తమ పిల్లలన్నారు. 1994లో నేను మొదటిసారి కోదాడ నుండి పోటీచేసి ఓడిపోయినా అప్పటి నుంచి ఏ హోదాలో ఉన్నా కోదాడ ప్రాంతాన్ని కంటికి రెప్పలా చూసుకుంటున్నట్టు తెలిపారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో అధికారుల, తీరుపై ఆయన మండిపడ్డారు. అధికారులను ఈ వేదిక నుండి హెచ్చరిస్తున్నాం.. వడ్డీతో సహా తీర్చుకోవాల్సిన టైం వస్తుందని హెచ్చరించారు. ఇటీవల తాను, పద్మావతి పార్టీ మారుతున్నామని పని కట్టుకొని ప్రచారాలు చేస్తున్నారని ,దీనిని ఖండిస్తున్నట్టు తెలిపారు. యాదృచ్ఛికంగా ఎయిర్‌పోర్టులో కలిసిన విషయాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేశారన్నారు. సొంత పార్టీ నాయకులే నన్ను బదనాం చేస్తున్నారని వాపోయ్యారు. కార్యకర్తలు ఐక్యంగా పని చేస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సోషల్ మీడియా ద్వారా ప్రజలను ప్రభావితం చేయాలన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పద్మావతి కార్యకర్తలను ఉత్తేజపరుస్తూ మాట్లాడారు. సమావేశానికి ముందు సర్వమాతప్రార్థనలు,పూజలు నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి,డీసీసీ అధ్యక్షుడు చెవిటివెంకన్నయాదవ్, ఆకుల లలిత, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు,మాజీ సర్పంచ్ పారాసీతయ్య,మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు గంధం యాదగిరి, షాబుద్దీన్,మండలఅధ్యక్షులు వరప్రసాద్‌రెడ్డి, ఆవుదొడ్డి ధనమూర్తి, సోషల్ మీడియా కన్వీనర్ రజనీకాంత్,బాజన్, వివిధ మండలాల మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
శనివారం 20 మే 2023



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-నకిరేకల్



వీఆర్ఏ లను రెగ్యులరైజ్ చేస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడానికి హర్షిస్తూ వీఆర్ఏల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మెయిన్ సెంటర్లో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు గద్దల జానయ్య, బేకుల సందీప్, ఒంటెపాక నాగరాజు, పుష్పలత, జ్యోతి, జిల్లా రాములు, వెంకట రమణ, జి. పద్మ పాల్గొన్నారు.

నకిరేకల్‌లో చలివేంద్రం ఏర్పాటు



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదేశానుసారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. వేసవిలో మెయిన్ సెంటర్లో స్థానికులు ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎలపురెడ్డి సైదిరెడ్డి, కౌన్సిలర్లు పల్లె విజయ్, రాచకొండ సునీల్, పోతుల రవీందర్, కందాల బిక్షంరెడ్డి, చెవుగోని లక్ష్మణ్, బానోత్ వెంకన్న, శివాలయం చైర్మెన్ పుప్పల సంతోష్ కుమార్, సోమ యాదగిరి, గుర్రం గణేష్, అమీర్ పాషా, రాజు పాల్గొన్నారు.

మానవ హక్కులు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉద్యమించాలి

- సుందరయ్యది భారత రాజకీయ చరిత్రలో చెరగని స్థానం
- 38వ వర్థంతిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



నల్లగొండ

మానవ హక్కులు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సీపీఐ(ఎం) శ్రేణులు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆదర్శవంతమైన రాజకీయనేతగా, దక్షిణ భారత కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాతగా, పీడిత ప్రజల ప్రియ తమ నాయకునిగా పుచ్చలపల్లి సుందరయ్య (పీఎస్)కు ఆధునిక భారత చరిత్రలో చెరగని స్థానం ఉందని గుర్తు చేశారు. 1913 మే 1వ తేదీన నెల్లూరు జిల్లా అలగానిపాడులో ఒక భూస్వామ్య కుటుంబంలో జన్మించిన ఆయన చిన్న వయసులోనే సంఘ సంస్కరణ, స్వాతంత్ర పోరాట దీక్ష అలవర్చుకున్నారని పేర్కొన్నారు. 1930వ దశకంలో దక్షిణ భారత దేశంలో కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాణానికి బీజాలు వేసి దేశంలోనే తొలి వ్యవసాయ కార్మిక



ఆర్టీసీ కాలనీ శాఖ ఆధ్వర్యంలో...

సంఘాన్ని స్థాపించారని తెలిపారు. తన వాటాకి వచ్చిన యావదాస్తినీ పార్టీకీ, ఉద్యమానికీ ధారబోసి అత్యంత నిరాడంబరంగా, నియమబద్ధంగా, నిర్మాణాత్మకంగా జీవించారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించినారని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడి అనంతరం సమసమాజ నిర్మాణం కోసం పోరాటం చేసిన వీరుడని అన్నారు. బహుముఖ కార్యక్రమాలతో సుందరయ్య స్ఫూర్తిని ఈ తరానికి అందించడం మనందరి కర్తవ్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, సయ్యద్ హాశం, చిన్నపాక లక్ష్మీనారాయణ, పి.నర్సిరెడ్డి, మల్లము మహేష్, ఎండీ.సలీం, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, నలుపరాజు సైదులు, కోట్ల అశోక్‌రెడ్డి, సాగర్ల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ

ఆర్టీసీ కాలనీ శాఖ ఆధ్వర్యంలో...

దక్షిణ భారతదేశానికి ఆదర్శ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్థంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ఆర్టీసీ కాలనీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుమ్మల పద్మ అధ్యక్షతన జరిగిన సభలో సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎండి.సలీం, నన్నూరు వెంకటరమణారెడ్డి, దండంపెల్లి సత్తయ్య, పుచ్చకాయల నర్సిరెడ్డి, మల్లం మహేష్, పార్టీ సీనియర్ నాయకులు అనంతుల శంకరయ్య, ఆర్టీసీ కాలనీ శాఖ కార్యదర్శి కార్లపూడి రాము, సహాయ కార్యదర్శి మాటూరి సునీత, పట్టణ కమిటీ సభ్యులు గుండాల నరేష్, దండంపల్లి సరోజ, ఊటుకూరి.మధు, కందుల అశోక్, చినపాక మంజుల, రావుల రవి, కట్ట ప్రభాతు, కందుల అశోక్, బొడ్డుపల్లి సైదులు, నరేందర్, అమాలి నాయకులు అమరేష్, మారయ్య, ఐద్వా నాయకురాలు జంజిరాల ఉమా, జయశ్రీ, ఎట్టమ్మ, పాక. మల్లయ్య, యువరాజ్, సహస్రి, తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య నేటి తరానికి ఆదర్శనీయుడు

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

ఘనంగా వాడవాడలా ఆదర్శనేత పుచ్చలపల్లి సుందరయ్య వర్థంతి

పేదల పెన్నిధి, దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కార్మిక నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య నేటి తరానికి ఆదర్శనీయుడని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. శుక్రవారం పుచ్చలపల్లి సుందరయ్య 38 వ వర్థంతి సందర్భంగా పట్టణంలోని ఎస్ఎల్‌బీసీ వ్యవసాయ మార్కెట్ యార్డు దగ్గర, పెద్దబండ సుందరయ్య బిల్డింగ్ కన్స్ట్రక్షన్ యూనియన్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ ఉత్తమ పార్లమెంటేరియన్‌గా సాధారణ జీవితం గడిపిన మహోన్నత నేత సుందరయ్య అని కొనియాడారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించినారని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడి అనంతరం సమసమాజ నిర్మాణం కోసం పోరాటం చేసిన వీరుడని ఆయన సేవలను కొనియాడారు. ఆయన స్ఫూర్తితో నేటి పాలకులు అవలంబిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.సలీం మాట్లాడుతూ సుందరయ్య కన్న కలలు దోపిడి రహిత సమ సమాజ నిర్మాణం కోసం నేటితరం ప్రజా పోరాటాలు చేయాలని అప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతూ దేశ



నల్లగొండ

సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్న బిజెపి కార్పొరేట్ విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, సాగర్ల యాదయ్య, సలివోజు సైదాచారి, శ్రీ సుందరయ్య బిల్డింగ్ కన్స్ట్రక్షన్ సొసైటీ కార్యదర్శి దేవరంపల్లి వెంకటిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలి యూనియన్ కార్యదర్శి దొండ శ్రీశైలం, మన్నె శంకర్, లింగస్వామి, లక్ష్మమ్మ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

కతాలగూడెంలో...

గ్రామీణ ప్రాంతంలో దోపిడికి గురి అవుతున్న పేదలకు వ్యవసాయ కార్మిక సంఘం ఏర్పాటు చేసి వాళ్ళ హక్కుల కోసం పోరాడిన మహానేత పుచ్చలపల్లి సుందరయ్య అని అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యురాలు, మహిళా కూలీల నల్గొండ జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ అన్నారు. శుక్రవారం సుందరయ్య 38వ వర్థంతి సందర్భంగా నల్లగొండ పట్టణంలోని 11వ వార్డు కతాలగూడెంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సరోజ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ నాయకులు పనస



చిట్యాలటౌన్

చంద్రయ్య, దండెంపల్లి మారయ్య, పామునగుండ్ల రాజు, జ్యోతి కలమ్మ, సిరిసాల మారయ్య, పాలకూరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, కార్మిక నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య నేటి తరానికి ఆదర్శనీయుడని సీపీఐ(ఎం) మండల పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్‌గౌడ్, ఒంటెపాక వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక నర రాఘవరెడ్డి భవనంలో సుందరయ్య 38వ వర్థంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు యానాల కృష్ణారెడ్డి, బీ.ప్రకాష్ రావు, వంటపాక కృష్ణ, పుట్ట సత్తయ్య, పన్నాల శశికళ, జి బుచ్చి రాములు, గింజల లక్ష్మి, గురు మహర్షి, బీ. నరసింహారెడ్డి పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : పేద బడుగు బలహీన వర్గాల కోసం సుందరయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకు పెద్దులు పేర్కొన్నారు. శుక్రవారం సుందరయ్య 38వ వర్థంతి సందర్భంగా. స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి బయన్న, కొప్పు శ్రవణ్, అర్థం శ్రీనివాస్, హమాలీలు పాల్గొన్నారు.

కేతపల్లి : అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో పేదలకు కూలి పెంచాలని, భూమి పంచాలని పోరాటాలు



కేతపల్లి

నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు పిలుపునిచ్చారు. కేతపల్లి మండల కేంద్రంలోని అమరవీరుల భవనంలో సుందరయ్య 38వ వర్థంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కేతపల్లి మండల కార్యదర్శి చింతపల్లి లుర్దు మారయ్య, కోట లింగయ్య, గోలి ఎల్లయ్య, చెవ్వుగొని నాగయ్య, నంద్యాల సోమిరెడ్డి, సాద నాగయ్య, బట్టు కృష్ణయ్య పాల్గొన్నారు.

మాడుగులపల్లి : మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవన్‌లో గురువారం సీపీఐ(ఎం) మండల ప్రధాన కార్యదర్శి పుల్లెంల శ్రీకర్ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్థంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, సర్పంచ్ కన్నయ్య నాగయ్య, సైదిరెడ్డి, వెంకన్న, చామల చెన్నయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : పేదల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహానుబాహులు పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరం రాజకీయ నాయకులకు ఆదర్శనీయమని సీపీఐ(ఎం) జిల్లా



నల్లగొండ

కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని మేకల లింగయ్య స్మారక భవనంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సుందరయ్య వర్థంతి సభకు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, సీనియర్ నాయకులు పామనుగుళ్ల అచ్చాలు, మండల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహ్మ అక్కెనపల్లి నాగయ్య, బొబ్బలి సుధాకర్‌రెడ్డి, రుద్రారపు పెద్దులు, మాదరగోని వెంకన్న వివిధ ప్రజాసంఘాల నాయకులు కొంపెల్లి శ్రీవేణి, అవిశెట్టి నర్సింహ్మ, ఏళ్ల మారయ్య, కడగంచి నర్సింహ్మ గట్టయ్య, అర్జున్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేసినప్పుడే లక్ష్యం సాధ్యం

- జిల్లాను ముందుంచడానికి ఇంజనీర్లు, అధికారులు కష్టపడాలి
- కలెక్టర్‌వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



మన ఊరు - మనబడి,మన బస్తీ - మన బడి కార్యక్రమం చేపట్టిన పనులు జిల్లా స్థాయి అధికారులు, ఇంజనీర్లు, క్షేత్రస్థాయి సిబ్బంది కలిసికట్టుగా, సమన్వయంతో పనిచేసినప్పుడే అనుకున్న లక్ష్యం సాధ్య మవుతుందని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో మన ఊరు - మన బడి, మనబస్తి-మనబడి కార్యక్రమం కింద ఎంపిక చేసిన పాఠశాలల్లో పెండింగ్ పనులపై పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి, విద్య, మౌలిక వసతులు, ఆర్‌డబ్ల్యుఎస్ శాఖల ఈఈలు, డిఈలు, ఏఈలు, ఎంఈఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతిరోజు మన ఊరు-మనబడి పనులకు సంబంధించిన ప్రగతి రిపోర్టులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో నల్లగొండ జిల్లాను ముందంజలో ఉంచడానికి ఇంజనీర్లు, అధికారులు కష్టపడి పనిచేయాలన్నారు. పనుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచి పనుల వివరాలను భౌతికంగా గ్రౌండ్ చేసి ఆన్‌లైన్‌లో విధిగా నమోదు చేయాలని సూచించారు. పనుల ప్రగతి గురించి ఎప్పటికప్పుడు డీఈఓకు సమాచారం అందించాలని తెలిపారు. 30 లక్షలలోపు పనులు పూర్తి అయిన దగ్గర చెల్లింపులు పూర్తి చేయాలన్నారు. 30 లక్షలకుపైగా ఉన్న పనులకు సంబంధించిన గ్రౌండింగ్ చేసి ఎంబీ ఎందుకు రికార్డు చేయడం లేదని ఇంజనీర్లను, అధికారులను ప్రశ్నించారు. మరోసారి అలా జరగకుండా చూడాలని సూచించారు. టెండర్లు, ఎంఓయూలు, రిజల్యూషన్ గ్రౌండింగ్, అగ్రిమెంట్లు, ఫోటో క్యాప్చర్, అనంతరం ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లయితే పనులు ప్రారంభమై కొనసాగుతాయని వివరించారు. అంతేగాక వెంటనే ఎఫ్‌టీవోలు జనరేట్ చేయాలని తెలిపారు. పనులు పూర్తయిన చోట కలరింగ్ పూర్తి చేసి ప్రారంభానికి చర్యలు తీసుకోవాలన్నారు. మండలాల వారీగా పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా, డీఈవో బిక్షపతి, పంచాయతీరాజ్ ఎస్ఈ జిజెవియస్. ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

22న ఉపాధ్యాయుల ధర్నా

నవతెలంగాణ-నల్లగొండ

ఈనెల 22న నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కేజీబీవీ, యూఆర్ఎస్ ఉపాధ్యాయుల ధర్నాను విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ధర్నాలో ప్రధానంగా అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న కేజీబీవీ, యూఆర్ఎస్‌లలో ఎస్వోలకు, సీఆర్టీలకు, ఇతర బోధనేతర సిబ్బందికి పీఆర్సీకి అనుగుణంగా బేసిక్ పే వర్తింపచేయాలని, తదితర డిమాండ్స్‌తో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ధర్నాకు నల్లగొండ జిల్లాలో గల అన్ని కేజీబీవీ, యూఆర్ఎస్‌ల ఉపాధ్యాయులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



హాస్టళ్లను మూసివేసే ఆలోచనను విరమించుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

హాస్టళ్లను మూసివేసే ఆలోచనను విరమించుకోవాలని డీవైఎఫ్ఐ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ ఎండీ.అంజద్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదానాయక్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్ఎంహెచ్ హాస్టల్లో విద్యార్థులు డిగ్రీ చదువుతున్నారని, జిల్లాలో ఉన్న మహాత్మా గాంధీ యూనివర్సిటీ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేశారని తెలిపారు. దీని కారణంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న హాస్టల్‌లను జిల్లా అధికారులు మూసివేయాలని వార్డెన్లకు హుకుం జారీ చేశారని, తద్వారా జిల్లావ్యాప్తంగా చదివి వేలాది మంది విద్యార్థులు ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈనెల 30 నుండి నడిచే సెమిస్టర్ ఎగ్జామ్‌ను దృష్టిలో ఉంచుకొని అధికారులు తక్షణమే హాస్టల్లో మూసివేయాలని నిర్ణయాన్ని వెనక్కి తీసుకొవాలని డిమాండ్ చేశారు. హాస్టల్‌లను పున ప్రారంభించాలని కోరారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి జగన్ నాయక్, దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, పవన్ నాయక్, హాస్టల్ విద్యార్థులు ముని, సంతోష్ , ఉపేందర్, కోటేష్, స్వామి, శివ, తులిసి తదితరులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి

కొనుగోలు కేంద్రాలు తనిఖీ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెంలోని పీఏసీఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రేగట్టి నారాయణరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : నల్లగొండ మండలం కేశవరాజుపల్లి, అదేవిధంగా తిప్పర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సలహాలు, సూచనలను ఇచ్చారు. కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు.



బతుకమ్మ ఆటలతో వీఓఏల నిరసన

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఐకేపీ వీఓఏల 33 రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకపోవడాన్ని నిరసిస్తూ శుక్రవారం చిట్యాల కనకదుర్గ సెంటర్‌లో వంటావార్పు, బతుకమ్మ ఆట, రాత్రి బస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నారా బోయిన శ్రీనివాస్ మాట్లాడారు. ఎండలు తీవ్రంగా ఉన్న 33 రోజుల నుంచి వెళ్లి సమ్మె చేస్తున్న ఉద్యోగుల పట్ల ప్రభుత్వానికి చీమకుట్టినట్టుగా లేదని విమర్శించారు. వెంటనే సమస్యలను పరిష్కారం చేయకపోతే ఈ నెల 22వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేపడతామని, 29న చలో హైదరాబాద్ సర్ఫ్ కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమం వేలాది మందితో చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఏదుళ్ల లక్ష్మిగుడిసె సువర్ణ, వడ్డగానే విజయ,ఏరుకొండ వెంకన్న,ఆద్దెల ఉమా, వలం దాసు కవిత, గుడిసె పద్మ,. బురుగు జ్యోతి, పాకాల సత్యనారాయణ,దేశపాక సత్తమ్మ, వనజా కుమారి తదితరులు పాల్గొన్నారు.

దళిత కాలనీపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నల్లగొండ

దళిత యువకుడు, బీసీ యువతీ ప్రేమించి పెండ్లి చేసుకున్నందుకు దళితవాడపై బీసీ కులస్తులు దాడి చేసి కొట్టడం, బూతు మాటలు తిట్టడం, కులం పేరుతో దూషించిన వారిపైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పెద్దవూర మండలం శిరసనగండ్ల గ్రామానికి చెందిన దళిత యువకుడు దోరపల్లి రాజు అదే గ్రామానికి చెందిన రజక సామాజిక వర్గానికి చెందిన అమ్మాయి గత మూడు సంవత్సరాలుగా ప్రేమించుకుని ఇటీవలనే వివాహం చేసుకున్నారు. రక్షణ కల్పించాల్సిందిగా జిల్లా ఎస్పీ డిఎస్పీలను కలిసి అభ్యర్థించారు. అదే అదునుగా దళిత కాలనీ పై కొందరు దాడి చేసి కొట్టారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. దాడి చేసిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అపూర్వరావుని కోరారు. ఈ సంఘటనపై ఆందోళన పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నిందితులను వెంటనే అరెస్టు చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ నమోదు చేయాలని కోరారు.



ధాన్యం కోనుగోలు చేయాలని రెండవ రోజు ధర్నా

నవతెలంగాణ-పెద్దవూర

ఐకేపి సెంటర్లలో ధాన్యం కొనుగోలు చేయక అన్నదాతలు విసిగిపోయి రెండవ రోజు కూడా ఆగ్రహించిన రైతులు మండలంలోని పోతునూరు స్టేజి హైదరాబాద్ నాగార్జున సాగర్ జాతీయ రహదారిపై రెండవరోజు శుక్రవారం రైతులు ధర్నా నిర్వహించారు. విక్రయం కోసం ధాన్యాన్ని ఆరుబయట కుప్పలుగా పోస్తేరోజులు గడుస్తున్నా కొనుగోలు చేయడం లేదంటూ పోతునూరు, పులిచర్ల, కోమటికుంట తండాకు చెందిన 100 మందికిపైగా రైతులు రోడ్డు మీద ధాన్యం పోసి రైతులు పెద్దఎత్తున రాస్తారోకో నిర్వహించారు. సుమారు రెండు గంటల పాటు రోడ్డుపై బైఠాయించారు. ఎటు రెండు కిలోమీటర్లు మేర వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నెల రోజుల నుంచి దాన్యం కొనుగోలు చేస్తారని ఎదురు చూస్తున్నా మాగోడు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 44 డిగ్రీల ఎండలో కనీస వసతులులేక అల్లాడుతున్నామని తెలిపారు. వడగాడ్పులకు హరిగోసా అనుభవిస్తున్నా పట్టించుకునే వారిలేరని లారీలు రాక గొనె సంచులు లేక అవస్థలు పడుతున్నామని మొర పెట్టుకుంటున్నారు. ఆందోళన చేస్తున్న రైతుల వద్దకు తహశీల్దార్ సైదులు గౌడ్ చేరుకొని గోనె సంచుల కొరత, లారీల కొరత కారణంగా కొనుగోళ్లు చేపట్టలేదని రెండు రోజుల్లో దాన్యం కొనుగోలు చేసేలా ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు. ధర్నాచేసిన వారిలో ఇంద్రకంటి వెంకటరెడ్డి, వీరబోయిన వెంకటయ్య, రమావత్ వాల, శోభన్ బాబు లచ్చిరాం, సన్నపురెడ్డి ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య, అనంతమల్లయ్య వెంకటయ్య, లక్ష్మయ్య, రామలింగయ్య ఆంజనేయులు, ఎల్లయ్య ,నరినాయక్ రమేష్, శ్రీనయ్య, రాంబాబు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షలు వాయిదా

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మే నెల 30 వ తారీకు నుండి జరగవలసిన డిగ్రీ నాలుగు, ఆరవ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్ లాగ్ పరీక్షలను వాయిదా వేసిన దరిమిల, ఆ పరీక్షలను 2023 జూన్ 14 నుండి నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ మిర్యాల రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ 1, 2, 3, 5 సెమిస్టర్‌ల బ్యాక్లాగ్ పరీక్షల కాలమానిని త్వరలో వెల్లడించనున్నట్లు పేర్కొన్నారు.



ఒక్క రైతుకు కూడా ఇబ్బంది కలగొద్దు

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

వరి ధాన్యం కొనుగోలులో నకిరేకల్ నియోజకవర్గంలో ఒక్క రైతు కూడా ఇబ్బంది పడొద్దు అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోళ్ళ విషయమై నార్కట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో చిట్యాల మిల్లుల యజమానులు, డీఆర్‌డీఏ సివిల్ సప్లయ్, కో ఆపరేటివ్ శాఖల అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతులకు ఇబ్బంది కలుగకుండా మిల్లులకు చేరిన ధాన్యాన్ని వెంటనే అన్ లోడ్ చేయాలని కోరారు. అదేవిధంగా లారీల సరఫరా విషయమై కాంట్రాక్టర్‌ను త్వరగా ఎక్కువ లారీలు ఐకేపీ, పీఏసీఎస్ కేంద్రాలకు పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ కాలిందిని, అదనపు డిఆర్డిఓ సరస్వతి, మార్కెటింగ్ డిపిఎంలు మోహన్‌రెడ్డి, శ్రీనివాస్ కోపరేటివ్ అధికారి చైతన్య, ఎసీఆర్ పీ. స్వాతి, ఏపిఎంలు దూదిమెట్ల శ్రీనివాస్, పద్మ, వినోద, ప్రభాకర్, యాదమ్మ ఆర్ఐలు, జావిద్, లింగస్వామి పాల్గొన్నారు.



బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదింపాలి

నవతెలంగాణ-చిట్యాల

కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ, బడా పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరించిన బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి కార్మికులు, రైతులు నడుం బిగించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ కోరారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో శుక్రవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మేడే నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జెండాలను నగేష్, గ్రామశాఖ కార్యదర్శి బూరుగు శ్రీను ఆవిష్కరించి మాట్లాడారు. దేవుడు, మతం పేరిట రాజకీయాలు చేస్తున్న మోడీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు శీలా రాజయ్య, నాయకులు బూరుగు విజయ్ కుమార్, నర్రా భిక్షంరెడ్డి, కొంపెల్లి రమేష్, శ్రీనివాసు, సిరిపంగి యాదయ్య, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలని రాస్తారోకో

నవతెలంగాణ-కట్టంగూరు



గత నెల రోజులగా మండలంలోని ఈదులూరు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆ గ్రామానికి చెందిన రైతులు శుక్రవారం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై కొద్దిసేపు రాస్తారాకో నిర్వహించారు. కొనుగోలు కేంద్రానికి లారీలు పంపకుండా పిఎసిఎస్ చైర్మెన్ నూక సైదులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పలువురు రైతులు ఆరోపించారు. తరుగు పేరుతో క్వింటాలకు ఐదు కేజీల వరకు కోతలు చేస్తున్నాంన్నారు. తక్షణమే కొనుగోలు ప్రారంభించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు తవిడ బోయిన భవాని, దండంపెల్లి శ్రీను, మాడత వెంకట్ రెడ్డి ముక్కెర లింగయ్య లింగయ్య గుడుగుంట నగేష్, దేశవి రామకృష్ణ, తవిటి నాగార్జున, నలమాద నరసింహ, మల్లేష్ నిమ్మన గోటి నరసింహ, దండంపల్లి యాదయ్య, నార్ల పరుశురాములు నలమాద భద్రయ్య పాల్గొన్నారు.

పారిశుధ్య పనులను పరిశీలించిన ఎంపీఓ

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని లోయపలి గ్రామంలో ఎంపీఓ ఉపేందర్‌రావు శుక్రవారం పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు పరిశుభ్రతను పాటించాలన్నారు.ఈ కార్యక్ర మంలో కార్యదర్శి భద్రమ్మ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

3

శనివారం 20 మే 2023

ఎమ్మెల్యేకు ఘనసన్మానం

నవతెలంగాణ-తుంగతుర్తి

బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ ఎన్నిక కావడం జిల్లా ప్రజల అదృష్టమని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటిసైదులు అన్నారు.ఈ మేరకు శుక్రవారం ఆయన్ను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, భారతరాష్ట్ర సమితి కార్మిక విభాగం నియోజకవర్గ అధ్యక్షులు గౌడిచర్ల సత్యనారాయణగౌడ్,తదితరులు ఉన్నారు.



నీతికి, నిజాయతీకి నిలువెత్తు నిదర్శనం సుందరయ్య జీవితం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

నీతికి, నిజాయతీకి, నిడారంబర జీవితానికి నిలువెత్తు నిదర్శనం పుచ్చలపల్లి సుందరయ్య జీవితం అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు.శుక్రవారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో పీడిత ప్రజల ప్రియతమ నేత పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్



నేరేడుచర్లలో..



తుంగతుర్తిలో..

రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా కొవ్వూరు తాలూకా అలగానిపాడు గ్రామంలో భూస్వామ్య కుటుంబంలో జన్మించిన సుందరయ్య తన జీవితాంతం తాడిత, పీడిత, పేద ప్రజల విముక్తి కోసం పనిచేసిన మహానేత అని కొనియాడారు.తన తండ్రి ద్వారా వచ్చిన వందలాది ఎకరాల భూమిని భూమిలేని దళిత పేదలకు పంచి ఇచ్చిన ఘనత సుందరయ్యకే దక్కిందన్నారు.దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని సుందరయ్య నిర్మించాలని గుర్తు చేశారు.1934వ సంవత్సరంలో తన సొంత గ్రామంలో వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను చూసి చలించి వారి కోసం పోరాడేందుకు ఏపీ వ్యవసాయకార్మిక



హుజూర్‌నగర్‌లో...

సంఘాన్ని నాడు స్థాపించారని నేడు ఆ సంఘం దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాల్లో విస్తరించిందన్నారు.తరతరాలుగా వస్తున్న ఫ్యూడల్ భావాజాలానికి వ్యతిరేకంగా దళితుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.కుల వివక్షకు వ్యతిరేకంగా పేదల్ని కలుపుకొని అనేక పోరాటాలు నిర్వహించారన్నారు.ఈ దేశంలో ఉన్న ఆర్థికఅసమానతలు పోవాలంటే పేదలందరికీ భూమి దక్కాలని తద్వారా పేదలకు ఆర్థిక స్వాతంత్ర్యం వస్తుందని ఆనాడే చెప్పారని పేర్కొన్నారు. దేశంలో తొలి ప్రతిపక్ష నేతగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొలి ప్రతిపక్ష నేతగా పనిచేసిన ఘనత సుందరయ్యకే దక్కిందన్నారు. పార్లమెంట్, అసెంబ్లీకి ఎన్నికైనప్పటికీ సైకిల్‌పై వెళ్లేవాడని, తన జీవితాంతం నిడారంబర జీవితాన్ని గడిపిన మహా నాయకుడని కొనియాడారు.దివిసీమలో ఉప్పెన వచ్చిన సందర్భంగా పార్టీ కేడర్‌ను దించి అనేక సేవా కార్యక్రమాలు చేశారని చెప్పారు.పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, ఆ తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా చాలాకాలం పాటు పనిచేసి దేశంలో రాష్ట్రంలో పార్టీ విస్తరణలో కీలకపాత్ర నిర్వహించారని తెలిపారు.అనేకమంది కార్యకర్తలను, నాయకులను సుందరయ్య తయారు చేశారని పేర్కొన్నారు.నేటి యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా చేసుకొని ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు, కోటగోపి, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, జిల్లేపల్లి నర్సింహారావు, ధనియాకుల శ్రీకాంత్, మేకనబోయిన శేఖర్, వీరబోయిన రవి ,చిన్నపంగనర్సయ్య, కొప్పుల రజిత, మేకనబోయిన సైదమ్మ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాంబాబు, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా నాయకులు వల్లపుదాసు సాయికుమార్, మామిడి సుందరయ్య, రణపంగ కృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వినోద్‌నాయక్, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా నాయకులు బచ్చలకూర రామ్‌చరణ్, పాముల సీతారాములు, ప్రజాకళాకారులు పిండిగా గోపి తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి సీపీఐ(ఎం) టౌన్ కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్యనగర్‌లో ఆ పార్టీ జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు కోటగోపి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సుందరయ్యనగర్ శాఖ కార్యదర్శి ముకర్ల వెంకన్న, శాఖా సభ్యులు లక్ష్మమ్మ, రంగమ్మ, అనసూయమ్మ, వెంకన్న, ఫిలిప్, సోమయ్య,చరణ్, హర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల :భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ ప్రసిద్ధ నేతల్లో పుచ్చలపల్లి సుందరయ్య ఒకరని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి



సూర్యాపేటలో...

శేఖర్‌రావు అన్నారు.శుక్రవారం నేరేడుచర్లలోని అరిబండిభవన్‌లో నిర్వహించిన పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రీకృత ప్రజాస్వామ్యసూత్రాల ప్రాతిపదికన కమ్యూనిస్టు పార్టీని నిర్మించాల్సిన అవసరాన్ని గుర్తించిన మొదటి వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్, కుంకు తిరుపతయ్య, నీలా. రామ్మూర్తి,వరలక్ష్మీ,రుద్రమ్మ, పాతూరి శ్రీనివాసరావు, ముశం నర్సింహ, గుర్రంఏసు, బోల్లేపల్లి శ్రీను, పటాన్ జానీ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: నేటితరం యువకులకు,రాజకీయ నేతలకు,పుచ్చలపల్లి



చివ్వెంలలో...

సుందరయ్య జీవితం ఆదర్శమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు.పుచ్చలపల్లి సుందరయ్యవర్ధంతిని పురస్కరించుకొని మండలకేంద్రంలోని వీఎన్ భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండలకార్యదర్శి బుర్రశ్రీనివాస్,తాటి విజయమ్మ,ముత్తయ్య,రమేష్, మడిపెద్ది యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : పుచ్చలపల్లి సుందరయ్య అడుగుజాడల్లో నడవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మండలకేంద్రంలో సుందరయ్య చిత్రపటానికి ఆ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఏసోబు, మండల కార్యదర్శి బచ్చలకూర రామ్‌చరణ్ ,నాయకులు సులోమాన్, కన్నయ్య, స్టాలిన్, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌టౌన్ :సుందరయ్య జీవితమే ఓ విప్లవ సందేశమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నాగారపు పాండు అన్నారు.సుందరయ్య 38వ వర్ధంతిని స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు శీలం శ్రీను, తుమ్మకొమ్మయోన, రేపాకుల మురళి, చిన్నం వీరమల్లు, కౌన్సిలర్ ఇందిరాల త్రివేణి, పార్టీ సీనియర్ నాయకులు పిట్టల నాగేశ్వరరావు, పాశం వెంకటనారాయణ, తురక వీరయ్యపట్టణ కమిటీ సభ్యులు శీలం సాంబయ్య,శీలంవెంకన్న, ఎలక సోమయ్యగౌడ్,రేపాకుల



మోతెలో...

వీరస్వామి,గణపవరపు శ్రీను, చింతకాయల పర్వతాలు,పాశం వీరబాబు,ముషిని శంభయ్య,కోలా సైదులు,శంభయ్య తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి: దేశంలోనే గొప్పనేత పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఐ (ఎం)



సూర్యాపేటలో...



మునగాలలో...



మఠంపల్లిలో...

జిల్లాకార్యదర్శి వర్గసభ్యుడు ధీరావత్ రవినాయక్ అన్నారు. మండలకేంద్రంలోని ఆ పార్టీ కార్యాల యంలో సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పాండునాయక్, మండల కార్యదర్శి మాలోత్ బాలునాయక్, సీనియర్ నాయకులు ఎస్.జగన్మోహన్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు కంటుకోటయ్య, జాల తిరుపతయ్య, వినోద్, సాంబయ్య,తదితరులు పాల్గొన్నారు.

మునగాల: భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత, పేదల పెన్నిధి సుందరయ్య పార్టీ, ప్రజాసంఘాలకు చేసిన సేవలు మరువలేనివని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వరరావుఅన్నారు.మండలకేంద్రంలో సీపీఐ(ఎం) కార్యాలయంలో చందా చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఆయన విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, మండల కార్యదర్శి చందాచంద్రయ్య,పార్టీ మండల కమిటీ సభ్యులు బచ్చలకూరస్వరాజ్యం,వీరబోయిన వెంకన్న, ఎస్‌కె.సైదా, దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, టి.సతీష్,ఆర్.రమేష్,శాఖ కార్య దర్శులు మల్లారెడ్డి, శివ, పాల్గొన్నారు.



అర్వపల్లిలో...

అర్వపల్లి : మండలకేంద్రంలో సుందరయ్య చిత్రపటానికి సీపీఐ(ఎం) మండలకార్యదర్శి వజ్జె శ్రీనివాస్ పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు చెరుకు ఏకలక్ష్మి మండలనాయకులు వజ్జె వినయ్‌యాదవ్,వజ్జె సైదయ్య, దేవరకొండ బాలయ్య, జమడగుంట్ల కృష్ణయ్య, ఎంసీపీఐయూ నాయకులు ఈదుర వీరపాపయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మోతె: నేటి యువత పుచ్చలపల్లి సుందరయ్యను ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. మండలకేంద్రంలో సుందరయ్య 38వ వర్ధంతిని పార్టీ మండలకమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కిన్నెర పోతయ్య,లింగయ్య,ఆర్.వెంకన్న, ఉప్పలమ్మ,వెంకటమ్మ, మల్లమ్మ పాల్గొన్నారు.



జూన్ 04న తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్లీనరీని విజయవంతం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట

జూన్ 04న జిల్లాకేంద్రంలో జరిగే తెలంగాణ జనసమితి పార్టీ రాష్ట్ర ప్లీనరీని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా లీగల్ సెల్‌కన్వీనర్ కుంచం చంద్రకాంత్ కోరారు.తెలంగాణ జనసమితి పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానికకోర్టు వద్ద జనసమితి పార్టీ మూడవ ప్లీనరీని విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు.ఎంతోమంది విద్యార్థుల ఆత్మబలిదానాలు, పోరాటాల వలన సాధించుకున్న తెలంగాణను అధికారంలోకి వచ్చి అన్ని రంగాలను మోసం చేస్తున్న కేసీఆర్ పాలనపై విసుగెత్తి నేడు తెలంగాణ ప్రజలు తెలంగాణ బచావో అంటూ నినదిస్తున్నారని పేర్కొన్నారు.కొట్లాడి సాధించుకున్న తెలంగాణను మనమే కాపాడుకోవాలని, ఉద్యమ ఆకాంక్షలతో ఏర్పడిన పార్టీ తెలంగాణ జన సమితి అని తెలిపారు.జూన్ 4 న జరిగే పట్టణంలో జరగబోయే పార్టీ రాష్ట్ర ప్లీనరీకి ప్రజలు, విద్యావంతులు, ఉద్యమకారులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో లీగల్‌సెల్ జిల్లా కోకన్వీనర్ డి. వీరేష్, లీగల్ సెల్ బాధ్యులు అండెం రామకృష్ణ, అనిల్, మహేష్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

- మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతిరెడ్డి అన్నారు.శుక్రవారం పట్టణంలోని స్థానిక సీసీరెడ్డి పాఠశాలలో బాస్కెట్‌బాల్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి ఓపెన్ టు ఆల్ బాస్కెట్‌బాల్ పోటీలను ముఖ్యఅతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు.విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి ఉన్నత విద్యా, ఉద్యోగాల్లో క్రీడకోటాలో రిజర్వేషన్స్‌తో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చన్నారు.క్రీడలతో ఐక్యత, స్నేహభావం కలుగుతుందన్నారు.క్రీడాకారులను, క్రీడారంగాన్ని ప్రోత్సహించేందుకు ఎల్లవేళలా తన వంతు సహాయసహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కందుల కోటేశ్వరరావు,కౌన్సిలర్లు షాబుద్దీన్, కర్రి సుబ్బారావు, నాయకులు కంబాలప్రసాద్, బాబా, క్లబ్ అధ్యక్షులు లాందేవరాజ్, సెక్రెటరీ అర్జున్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు వినయ్,సాయి, ప్రభాస్, విజయ్, హేమంత్ సాయి తదితరులు పాల్గొన్నారు.



బావిలో పడి యువకుడు మృతి

నవతెలంగాణ-చివ్వెంల

ప్రమాదవశాత్తు బావిలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన మండలపరిధిలోని జయరాంగుడితండాలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...జయరాంగుడితండాకు చెందిన గుగులోతు రవి (27) వ్యవసాయ బావి వద్దకు వచ్చి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడు.సంఘటనా స్థలానికి పోలీసులు, తండా ప్రజలు చేరుకున్నారు. మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

లైబ్రరీలో మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని ప్రారంభించిన మంత్రి

నవతెలంగాణ-సూర్యాపేట

ఇచ్చిన మాట ప్రకారం జిల్లా గ్రంథాలయ అవరణలో యువతీ,యువకుల కోసం విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి భోజనవసతి ఏర్పాటు చేశారు.శుక్రవారం స్థానిక గ్రంథాలయంలో భోజన సౌకర్యాన్ని ఆయన ప్రారంభించారు.ప్రధానంగా రెండు రోజుల కింద మంత్రి గ్రంథాలయాన్ని సందర్శించిన విషయం తెల్సిందే.కాగా ప్రస్తుతం కాంపిటీటివ్ పరీక్షల సీజన్ నడుస్తుండడంతో జిల్లాకేంద్రంలో ఉన్న గ్రంథాలయం యువతీ, యువకులతో ప్రతినిత్యం కిక్కిరిసిపోతుంది.ఈ క్రమంలో అన్ని వసతులు బాగానే ఉన్న పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే వారికి మధ్యాహ్న భోజనం ఆటంకంగా మారింది.కొంతమంది భోజనం కోసం ఇంటికి వెళ్ళితే సమయం వృథా అవుతుండగా, మరి కొంతమందికి చాలా దూరం ఉండడంతో ఇబ్బందులకు గురవుతున్నారు.ఇక మహిళల ఇబ్బందులు వర్ణాతీతంగా మారింది.మరి కొంతమందికి ఆర్థికసమస్యలు కూడా ఉన్న విషయాన్ని ఆకస్మిక తనిఖీలో మంత్రి గ్రహించారు.వారు ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశంతో మధ్యాహ్న భోజన వసతిని ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీని ఆయన నిలబెట్టుకొని తన ఔదార్యాన్ని చాటారు.అదేవిధంగా అక్కడి యువతీ, యువకులు అదనపు నిర్మాణం అవసరాన్ని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.వెంటనే స్పందించిన మంత్రి యుద్ధప్రతిపాదికన ప్రతిపాదనలు సిద్ధం చేసి హామీ ఇచ్చిన రెండు రోజులకే లైబ్రరీలో అదనపుసీటింగ్ కోసం కావాల్సిన షెడ్ నిర్మాణం కోసం జిల్లా గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.మూడు రోజుల్లో నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని మంత్రి ఆదేశించారు. మంత్రి తమపై చూపిన ప్రేమాభిమనాలకు యువత ఫిదా అయ్యి కండ్లలో ఉన్న తమ ఇబ్బంది ని గుర్తించి మాట మీద నిలబడి సమస్యలను పరిష్కరించిన నాయకుడు జగదీశ్‌రెడ్డి అని కొని యాడారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్‌చైర్మెన్ పుట్టా కిషోర్,బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు తాహేర్‌పాషా, నిమ్మల స్రవంతి, రాపర్తి శ్రీనివాస్, అనంతుల యాదగిరి, ఎల్గూరి రమాకిరణ్‌గౌడ్, రఫీ, శ్రీనివాస్ యాదవ్, సల్మా,కరుణశ్రీ, అంజమ్మ, దండు రేణుక, తదితరులు పాల్గొన్నారు.





గోపయ్య కుటుంబానికి మంత్రి పరామర్శ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని చెట్లముకుందాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కొండమీది గోవిందరావు తండ్రి గోపయ్య ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న మంత్రి జగదీశ్‌రెడ్డి శుక్రవారం వారి గృహానికి విచ్చేసి గోపయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం గుండు శ్రీనివాస్‌గౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాదిభిక్షం, పీఏసీఎస్ చైర్మెన్ వెన్న సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జులకంటి వెంకటరెడ్డి, సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, జిల్లా నాయకులు మామిడి అంజయ్య, మండలఅధ్యక్షుడు దొంగరి యుగంధర్, వెంకటేశ్వర్లు, చెన్ను శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, ధర్మయ్య సతీష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు ప్రదానం చేసిన ఎంపీపీ

నాగారం :మండల స్థాయి 2023 సీఎం కప్ టోర్నమెంట్‌లో వివిధ ఆటలలో గెలుపొందిన వారికి శుక్రవారం ఎంపీపీ కూరము మనీ వెంకన్న,తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్‌తో కలిసి బహుమతులను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయన్నారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జి.శోభారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



కంటివెలుగు పథకం దేశానికే ఆదర్శం

నవతెలంగాణ-కోదాడరూరల్

కంటి వెలుగు పథకం దేశానికి ఆదర్శమని ఎంపీటీసీ శంకర్‌శెట్టి కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని కూచిపూడి తండా గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీఓ తుమ్మల నాగేశ్వరావు, సర్పంచ్ భూక్యాసైదాతో కలిసి ప్రారంభించి మాట్లాడారు.నేత్ర సంబంధిత వ్యాధిగ్రస్తులల కొరకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకం కంటివెలుగు పథకం ద్వారా అవసరమైన వారికి ఉచిత కళ్ళద్దాలు, మందులు పంపిణీ చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు.వయస్సురీత్యా 50 ఏండ్లు నిండిన, నేత్ర సమస్యలు ఉన్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వాణిశివప్రియ, హేమంత్, సుజాత, ఏఎన్ఎం సంతోషమ్మ, ఆశావర్కర్స్ అన్నమ్మ, పద్మ, సువార్త, సుశీల, అలివేలు, గ్రామపంచాయతి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



కోదాడలో...

హుజూర్‌నగర్ : జనవరి 18 నుండి నేటి వరకు వివిధ వార్డులలో కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి ముగించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి తెలిపారు.మున్సిపాలిటీ పరిధిలో 10331 మందికి మందికి పరీక్షించి 2172 మందికి కళ్లద్దాలు అందజేశామన్నారు.787 మందికి ఆటల ద్వారా అద్దాలు అందజేశామని, 1863 మందికి కంటి ఆపరేషన్ చేశామన్నారు.ఐదునెలలుగా సేవలందించిన కంటి వెలుగు సిబ్బందిని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావు, కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి ఇందిరాల రామకృష్ణ,డాక్టర్ సుష్మ, మల్లిక,డేటా ఎంట్రీ ఆపరేటర్ శివ ,హైమావతి, కవిత, తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో...

వీఆర్ఏ రెగ్యులరైజేషన్‌పై హర్షం వ్యక్తం చేసిన వీఆర్ఏలు

నవతెలంగాణ-నాగారం

వీఆర్ఏలను రెగ్యులరైజేషన్ చేస్తున్నట్లు సీఎం కేసీఆర్ గురువారం క్యాబినెట్‌లో ప్రకటించడంపై వీఆర్ఏ మండల అధ్యక్షుడు దాసరి రమేష్ హర్షం వ్యక్తం చేశారు.శుక్రవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు సీఎం కేసీఆర్ చిత్రపటానికి ఆయన పాలాభిషేకం చేశారు.అనంతరం మాట్లాడుతూ వీఆర్ఏల బాధలు తెలుసుకొని రెగ్యులరైజేషన్ చేసినందుకు సీఎం కేసీఆర్,మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు అనిత,అనంతుల మహేశ్వరి, పందిఅశోక్,సాల్మన్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
4
శనివారం 20 మే 2023

యాదాద్రి సన్నిధిలో హీరో సాయికుమార్

నవతెలంగాణ -యాదగిరిగుట్ట



ప్రముఖ సినీ నటుడు సాయికుమార్ శుక్రవారం కుటుంబ సమేతంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనం చేయగా ఆలయ ఏవో రామ్మోహన్ ప్రసాదాలను అందజేశారు.

నిత్యాదాయం 19.24లక్షలు

శ్రీ లక్ష్మీనరసింహస్వామి శుక్రవారం ఒకరోజు ఆదాయం రూ.19లక్షల24వేల 31 వచ్చినట్లు ఆలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

మల్లయ్యకు నివాళులర్పించిన కుంభం

నవతెలంగాణ- వలిగొండరూరల్



ఇటీవల అనారోగ్యంతో మరణించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పులిగిల్ల గ్రామ మాజీ సర్పంచ్ వేముల మల్లయ్య దశదినకర్మ కార్యక్రమానికి శుక్రవారం డీసీసీ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై నివాళు లర్పించారు. కుటుంబానికి 40 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజ్, మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు బుగ్గ వెంకటేశం, పాశం స్వామి, బుగ్గ బీరప్ప, జక్కిడి చంద్రారెడ్డి, భోగ రమేష్ పాల్గొన్నారు.

మత రాజకీయాలను వ్యతిరేకించడమే సుందరయ్యకు నివాళి



సంస్థాన్ నారాయణపురం

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

మత రాజకీయాలను వ్యతిరేకించడం ద్వారానే సుందరయ్య కు నిజమైన నివాళి అర్పించినట్టని సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలు నెరవేర్చేందుకు యువత వామపక్ష రాజకీయాల్లోకి ప్రవేశించాలన్నారు. సుందరయ్య ఆదర్శ కమ్యూనిస్టు అన్నారు. ఆయన ఆశయ సాధనకు కార్యకర్తలు పునర్ అంకితం అవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు గుంటూరు శ్రీనివాస చారి, మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, మండల కమిటీ సభ్యులు చింతకాయల నరసింహ ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పిట్ట రాములు, సిఐటియు నాయకులు రాచకొండ కృష్ణ, కడ్తాల బిక్షమయ్య,బొడ్డుపల్లి లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ ఎం : భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్ట్) వ్యవస్థాపక సభ్యులు, పార్టీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, పార్లమెంట్ శాసనసభ



చౌటుప్పల్

మాజీ సభ్యులు, రైతాంగ పోరాట వీరుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంతో పాటు పల్లెర్ల, కూరెళ్ళ గ్రామాలలో పార్టీ నాయకులతో కలిసి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు. కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన గొప్ప వ్యక్తి సుందరయ్య



ఆలేరుటౌన్

అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీమండల కార్యదర్శి వేములబిక్షం పార్టీ డివిజన్నాయకులురచ్చ గోవర్ధన్, వి. గోపాల్ రెడ్డి పల్లెర్ల, కూరెళ్ళ పార్టీ గ్రామశాఖకార్యదర్శిలు గుణబోయిన స్వామి, తుమ్మలగూడెం యాదయ్య, మండల నాయకులు భాషబోయిన రాములు, బండ బీరయ్య, భాషబోయినబుగ్గయ్య, రామ్ రెడ్డి స్వామి, యాదిరెడ్డి, నాగయ్య, రమేష్,



తుర్కపల్లి

అంజయ్య, నర్సింహా, ఆగయ్య, లక్ష్మమ్మ, అంజమ్మ గోపాల్,స్వామి, సత్తయ్య, బిక్షం, సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : భూస్వాముల వ్యవస్థ పోయి కష్టజీవుల రాజ్యం రావాలని నిరంతరం పోరాడిన ఉద్యమ నేత అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు అన్నారు. మండల కేంద్రంలో ఆ పార్టీ కార్యాలయంలో సుందరయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ర్యకలశ్రీశైలం, నాయకులు లక్ష్మయ్య, యాదగిరి, పున్నమ్మ ,నాగరాజు, మల్లేష్ ,బాల నరసింహ, బిక్షపతి ,మహేష్ ,ఉప్పలయ్య ,తదితరులు పాల్గొన్నారు.

మోత్కూర్:తెలంగాణ ఆయుధ పోరాట యోధుడు, ప్రజల మనిషి పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని సుందరయ్య కాలనీలో, మండలంలోని పాలడుగు గ్రామంలో వేర్వేరుగా ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడేందుకు, వారి సమస్యలపై పోరాడేందుకు సుందర రామిరెడ్డి గా ఉన్న తన పేరును సుందరయ్యగా మార్చుకున్న గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ, లక్ష్మి, మెతుకు అంజయ్య, కందుకూరి నర్సింహ, అలివేలు, పాలడుగు గ్రామ శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి చింతకింది సోమరాజు, లక్ష్మి, వడ్డేపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ : పట్టణ కేంద్రంలో బ్రాహ్మణపల్లి కూడలి వద్ద సుందరయ్య చిత్రపటానికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, మండల



బొమ్మలరామారం

కార్యదర్శి బండారు శ్రీరాములు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పీడిత ప్రజల విముక్తి కోసం ఉన్నత వర్గంలో పుట్టిన పేద ప్రజల బతుకులు బాగుకోసం, భూమి కోసం, భూమి విముక్తి కోసం పోరాటం చేసిన వ్యక్తి సుందరయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు గాడి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి టంటం వెంకటేష్, నాయకులు పాశం బాలయ్య, వాడపల్లి జంగయ్య, ఆకారం నాగరాజు, ఆంజనేయులు, సుంకరి మహేష్, తూర్పాటి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య వారసత్వాన్ని కొనసాగిద్దామని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎండి.పాషా తెలిపారు. శుక్రవారం పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ పార్టీ మండల, మున్సిపల్ పట్టణ కమిటీల ఆధ్వర్యంలో సుందరయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపల్, మండల కార్యదర్శులు బండారు నర్సింహ, గంగదేవి సైదులు, మున్సిపల్ వైస్ చైర్మెన్ బత్తుల శ్రీశైలం, నాయకులు ఆకుల ధర్మయ్య, తడక మోహన్, బొజ్జ బాలయ్య, కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, బత్తుల దాసు, ఆర్.శ్రీకాంత్, శంకర్‌రెడ్డి, రాజు, యాదయ్య పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు కొక్కొండ లింగయ్య,మండల కమిటీ సభ్యులు తలారి మాతయ్య ,ఆవుల కలమ్మ, గడ్డమీది నరసింహ, తూటి వెంకటేశం , నాయకులు కోట నాగరాజు ,కోట నరేష్ ,పోతరాజు భరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ :మండలంలోని కంది గడ్డ తండాలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రదేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కేతావత్ లక్ష్మి సుగుణమ్మ ,మాలోతు మధు, సురేష్ ,రమేష్, కమలమ్మ, లలిత తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ,ప్రజా పోరాటాలు



బీబీనగర్

చేయడం ద్వారానే సుందరయ్యకు నిజమైన నివాళులర్పించినట్లు అవుతుందని, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎంఎ ఇక్బాల్ అన్నారు .శుక్రవారం పట్టణకేంద్రంలోని ఏసీరెడ్డి భవనం ఆవరణలో సుందరయ్య వర్ధంతిని నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి ఆయన ఆ పార్టీ మండల కార్యదర్శి దూపటి వెంకటేశ్‌తోకలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మెన్ మోరిగాడి చంద్రశేఖర్ , సీఐటీయూ మండల కన్వీనర్ మోడీ గారి రమేష్ ,తాళ్లపల్లి గణేష్ , వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు , నల్ల మాస తులసయ్య ,మోరిగాడి మహేష్, మోరిగాడి అజయ్, ఎలుగల శివ, పిక్క గణేష్, వడ్డేమాన్ బాలరాజు, వడ్డెమాను విప్లవ్, అశోక్, అంజయ్య, డివైఎఫ్ఐ నాయకులు బుగ్గ నవీన్, ఎండి అమీర్, బండ శ్రీను ,రాములు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండరూరల్ : మండల పరిధిలోని తుర్కపల్లి, సంగెం,వర్కట్ పల్లి



ఆత్మకూర్ ఎం

గ్రామాల్లో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయనచిత్రపటానికి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు భీమనబోయిన జంగయ్య, తుర్కపల్లి గ్రామ ఉపసర్పంచ్ వెలమకన్నే బాలరాజు, వర్కట్ పల్లి శాఖ కార్యదర్శి మెట్టు రవీందర్ రెడ్డి, నాయకులు పల్సం స్వామి,సల్ల ఐలయ్య, రాధారపు మల్లేశం, కీసరి దామోదర్ రెడ్డి,వబ్బతి మల్లేశం,గోగు కిష్టయ్య తుమ్మల సంజీవరెడ్డి, నర్సిరెడ్డి,వనం మురళి, కేసాని మల్లేశం,బండిగారి రాములు, బండిగారి శంకరయ్య,చేగురి రాములు,బొక్క వెంకట్ రెడ్డి, బద్దం మల్లారెడ్డి,సల్లా రాజయ్య,వట్టిపల్లి రాజు,తుమ్మల మల్లారెడ్డి,మాసంపల్లి యాదయ్య,కొలగాని మత్స్యగిరి,వెల్మకన్నే ఉదయ్,వలుసం మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : నేటి రాజకీయ నాయకులందరికీ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య రాజకీయ జీవితం స్ఫూర్తిదాయకమని సీఐటీయూ జిల్లా నాయకులు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగే సోములు,సీపీఐ(ఎం)పార్టీ పట్టణ కార్యదర్శి గాదె నరేందర్ అన్నారు. శుక్రవారం స్థానిక పద్మశాలి కాలనీలో ఆ పార్టీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి



మోత్కూరు

సుందరయ్య వర్ధంతిని పురస్కరించుకొని పార్టీ జెండా ఆవిష్కరించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు బావండ్ల పల్లి బాలరాజు, పల్లె సత్యం, బావండ్ల పల్లి సత్యనారాయణ, కుందూరు వెంకటేశ్వర్లు, సిఐటియు పట్టణ అధ్యక్షుడు రాసాల రమేష్, తరిగోపుల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆలేరురూరల్

వలిగొండ : పట్టణంలో పాత ఎమ్మార్వో కార్యాలయం వద్ద శుక్రవారం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఆ పార్టీ మండల పట్టణ కార్యదర్శులు సిర్పంగి స్వామి,గర్దాసు నరసింహ సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ సహాయ కార్యదర్శి ధ్యానబోయిన యాదగిరి పట్టణ నాయకులు వేముల



రామన్నపేట

లక్ష్మయ్య ఆలకుంట్ల నరసింహ, కవిడే కృష్ణ,కర్నాటి వెంకటేశం,ఉపేందర్, సోమయ్య,నరేష్, తదితరులు పాల్గొన్నారు .

రాజాపేట: పేదల పెన్నిధి దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కార్మిక నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య నేటి తరానికి ఆదర్శనీయుడని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మంగ నర్సింహులు అన్నారు.శుక్రవారం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ పార్లమెంటేరియన్ గా సాధారణ జీవితం గడిపిన మహోన్నత నేత సుందరయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బబ్బురి పోశెట్టి, మండల కార్యదర్శి బబ్బురి శ్రీనివాస్, కటికల రామచంద్రం, పబ్బోజు రాధమ్మ, తదితరులు పాల్గొన్నారు.



వలిగొండరూరల్



వలిగొండ



రాజాపేట

డార్విన్ జీవ పరిణామా సిద్ధాంతమే సమాజానికి మూలం

- విజ్ఞాన దర్శిని అధ్యక్షులు రమేష్

నవతెలంగాణ -భువనగిరిరూరల్

డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతమే సమాజానికి మూలమని విజ్ఞాన దర్శిని అధ్యక్షులు రమేష్ అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పాఠ్యాంశం నుండి డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని తొలగించడం సమాజ మార్పు మీద ప్రత్యక్ష దాడి చేస్తున్నదన్నారు. శుక్రవారం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా శుక్రవారం జిల్లాకేంద్రంలో పీఎస్ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో పాఠ్యాంశం నుండి డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం తొలగింపు పై చర్చాగోష్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా అనేక రకాల అధ్యయనాలు చేసి డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని తీసుకువస్తే కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం డార్విన్ జీవపరిణామ సిద్ధాంతం పాఠ్యాంశం నుండి తొలగించాలని కుట్ర సైన్సును పూర్తిగా నీరుగార్చడమే అని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సైన్స్ రంగానికి నిధులు కేటాయించడంలో పూర్తిగా విఫలమై సైన్స్ తప్పు అని భావవాదాన్ని ప్రేరేపిస్తూ సైన్స్ పట్ల అవగాహన తగ్గించే ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం సమాజ మార్పుకు మూలంగా ఉందని దీనిని మరింత ప్రచారం చేయాల్సిన అవసరం నేటి మేధావుల మీద ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎస్ అధ్యయన వేదిక కన్వీనర్ కల్లూరి మల్లేశం, ప్రజా సంఘాల నాయకులు ఎండి.జహంగీర్, కొండమడుగు నర్సింహ, దండెమూడీ శ్రీచరణ్, పల్లెర్ల రమేష్, పి చెన్నయ్య, ముక్కెర్ల యాదయ్య, కాడారి వెంకటేష్ యాదవ్, భాస్కర్ రెడ్డి, మాయ కృష్ణ, మామిడి వెంకట్ రెడ్డి, గడ్డం వెంకటేష్, సందేల రాజేష్, లావుడ్య రాజు, వడ్డేబోయిన వెంకటేష్ పాల్గొన్నారు.



25న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-చౌటుప్పల్

ఉపాధిహామీ చట్టం రక్షణ కోసం ఈ నెల 25న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నిర్వహించే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ కోరారు. శుక్రవారం పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో రాష్ట్ర సదస్సు కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వామపక్షాలు, ప్రజసంఘాలు, స్వచ్ఛందసంస్థలు, మేధావులు ఐక్యంగా ఉండి యుపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చిన ఫలితంగా ఉపాధిహామీ చట్టం వచ్చిందన్నారు. 9ఏండ్ల క్రితం బీజేపీ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధిహామీ చట్టాన్ని ఏత్తేసేందుకు కుట్రలు చేస్తోందన్నారు. కొత్త జీవోలను తెస్తూ చేసిన పనికి డబ్బులు ఇవ్వకుండా పనిప్రదేశంలో మౌలిక సదుపాయాలు కల్పించకుండా ప్రతి బడ్జెట్‌లోనిధులు, పనిదినాలు తగ్గిస్తూ కూలీలపై భారాలు మోపుతున్న పరిస్థితి ఉందన్నారు. కొలతలతో సంబంధం లేకుండా చేసిన పనికి డబ్బులు ఇవ్వాలని, రోజు కూలి రూ.600 ఇవ్వాలని, ఏడాదికి 200రోజులు పనిదినాలు కల్పించాలని డిమాండ్‌చేశారు. ఈ సదస్సుకు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గండబేరి సైదులు, మండల కార్యదర్శి బొజ్జ బాలయ్య, బోయ యాదయ్య పాల్గొన్నారు.



శంకర్ అక్రమ అరెస్టును ఖండించిన అఖిలపక్ష నాయకులు

నవతెలంగాణ- ఆలేరుటౌన్

జనం టీవీ యూట్యూబ్ ఛానల్ రిపోర్టర్ శంకర్ పై అక్రమంగా తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన తీరును అఖిలపక్ష కమిటీ సభ్యులు ఖండించారు. శుక్రవారం పట్టణకేంద్రంలోని రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొన్ని రోజులుగా ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత అక్రమ ఆస్తులపై, గత ఎలక్షన్ లో ఎలక్షన్ కమిషన్ కు సమర్పించిన తప్పుడు అఫిడవిట్ లపై జనం టీవీలో కథనాలు రావడంతో జీర్ణించుకోలేని ఎమ్మెల్యే గొంగిడి సునీత కక్షగట్టి ఉద్దేశపూర్వకంగా తన అనుచరులతో తప్పుడు కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇది సరైన పద్ధతి కాదని ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల స్వేచను కాపాడాల్సిన పాలకులే, భంగం కలిగించడం సిగ్గుచేటని, ఇకనైనా గొంగడి సునీత ఇలాంటి హేయమైన చర్యలు మానుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు ఎంఏ . ఇక్బాల్, బడుగు జహంగీర్, ఎంఏ. ఎజాస్,గ్యార నరేష్,చెక్క వెంకటేష్, దుపటి వెంకటేష్ , చింతకింది సోమరిషి,మొరుగాడి చంద్రశేఖర్, బందేల సుభాష్, మొరుగాడి రమేష్, బంద్రు అంజనేయులు, జూకంటి పౌల్ , నల్ల మాస తులసయ్య, బుగ్గ నవీన్, రాజేష్ , ఎలుగల శివ, కల్వకుంట్ల లోకేష్, సుంకరి విక్రం, బొమ్మ కంటి లక్ష్మీనారాయణ, గ్యార అశోక్, సంగి రాజు, వడ్డేమాన్ బాలరాజ్, ఎలగందుల రాములు, పిక్క గణేష్, బండ శీను, ఎండి బాబా తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు శిక్షణా తరగతులు



నవతెలంగాణ- భువనగిరిరూరల్

ఐఎల్‌పీఏ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం వివేరా హోటల్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో యువ న్యాయవాదులకు వివిధ చట్టాలపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ తరగతులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బాలభాస్కర్ రావు ప్రారంభించి మాట్లాడుతూ న్యాయవాదులు నిరంతరం తమను తాము అప్డేట్ చేసుకోవాలన్నారు. అనంతరం భువనగిరి ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి కే.మురళి మోహన్ రావు ,భువనగిరి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి డి నాగేశ్వర్ రావు,బార్ కౌన్సిల్ వైస్ చైర్మెన్ కె.సునీల్ గౌడ్ ఐఎల్ పిఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పొన్నం విజయదేవరాజు గౌడ్ మాట్లాడారు. న్యాయవాదులు ఎంత సుశిక్షుతులైతే న్యాయవ్యవస్థ అంతగా మెరుగ్గా న్యాయాన్ని అందించగలదన్నారు. ఈ శిక్షణ తరగతులకు అడ్వకేట్ పొడిచేది శ్రీనివాస్, గజ్జల వెంకటరెడ్డి, కిరణ్ కుమార్, నాగరాజు, లత, కాంతా చారి ఫ్యాకల్టీగా వ్యవహరించారు. ఐఎల్ పీఏ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గజ్జల వెంకట రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్లెల సౌజన్య, భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య, భువనగిరి బార్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ జీ వెంకటేశ్వర్లు, ఐ ఎల్ పి ఏ అడ్వకేట్స్ సిద్ధిరాములు, సామ్సన్, గాంగేయుడు, లక్ష్మీదేవి, సురేష్ కుమార్, మల్లేష్, భాస్కర్ తో పాటుగా భువనగిరి, చౌటుప్పల్, ఆలేరు , రామన్నపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 100 మందికి పైగా న్యాయవాదులు పాల్గొన్నారు.

కుంటలు, చెరువులను కాపాడుకోవాలి

- రామన్నపేట లోతుకుంటను సుందరీకరిస్తాం
- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ -రామన్నపేట

కుంటలు, చెరువులు జల సిరులకు నిలయాలని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, నీటిపారుదల శాఖ అధికారులు లోతుకుంటలో సమగ్ర భూ సర్వే నిర్వహించి ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకోవాలని ఆ శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని లోతుకుంట (కుమ్మరి కుంట) ను ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. అక్రమనకు గురైన భూమిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణానికి మధ్యలో భువనగిరి - చిట్యాల రోడ్డుకు ఆనుకొని ఉన్న ఈ లోతుకుంటను సుందరీకరిస్తామన్నారు. సుందరీకరణకు అవసరమైన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఈఈ బొడ్డు సురేందర్ రావు, స్థానిక ఎంపీటీసీ-1 గొరిగె నరసింహ, మండలం కో ఆప్షన్ సభ్యులు అమేర్, నాయకులు ముక్కాముల సత్తయ్య, దండుగుల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ధర్మారెడ్డిపల్లి కాలువ గండిని పరిశీలించిన ఎమ్మెల్యే చిరుమర్తి

మండలంలోని సర్నేనిగూడెం గ్రామ శివారులో గత వర్షాకాలంలో ధర్మారెడ్డిపల్లి కాలువకు పడిన గండిపడిని, ఇరిగేషన్ అధికారులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శుక్రవారం పరిశీలించారు. వర్షాకాలం వస్తుందందున తక్షణమే కాలువకు పడిన గండిని పూడ్చడానికి అధికారులు సిద్ధం కావాలనిఅవసరమైన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలనిసంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐబీ ఈఈ సురేందర్ రావు, పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల బిక్షం రెడ్డి, సర్పంచులు ధర్నే రాణి, ఎడ్ల మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, ఎడ్ల నరేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, కర్రే రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



ఆదర్శకళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి

నాగారం :మండలపరిధిలోని పసునూర్ గ్రామంలో ఉన్న ఆదర్శ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుకునే విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కుంట రమేష్ అన్నారు.మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీసీ,బైపీసీ, సీఈసీ,హెచ్ఈసీ గ్రూపులలో ప్రతి గ్రూపుకు 40 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు.విద్యార్థులు ఆన్‌లైన్‌లో డబ్ల్యూడబ్ల్యూ డాట్ టీఎస్ మోడల్‌స్కూల్ డాట్ కామ్ వెబ్‌సైట్‌లో,నేరుగా కళాశాలలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఐటీఐ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ ప్రయివేట్ఐటీఐ కళాశాలల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ప్రభుత్వ ఐటీఐ (న్యూ) నల్గొండ, సూర్యాపేట జిల్లా కన్వీనర్ ఎస్.గోపాల్‌నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 17 నుండి జూన్ 10 వ తేదీ వరకు పదవ తరగతి, ఎనిమిదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఆసక్తి గల విద్యార్థులు http://iti.telangana.gov.in వెబ్‌సైట్‌లో ఒరిజినల్ ధ్రువీకరణపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

మోసం చేస్తున్న రైస్ మిల్లుల యజమానులు,ఐకేపీ సిబ్బంది

నవతెలంగాణ-తుంగతుర్తి

తరుగు పేరుతో ఐకేపీ సిబ్బంది, రైస్‌మిల్లర్లు కుమ్మక్కై రైతులను నిండా ముంచడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఇప్పటికే రైతులు అకాల వర్షాలతో, వడగండ్ల వానతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. అధికారులు ఒకపక్క తరుగు పేరుతో రైతులను ఇబ్బందిపెట్టొద్దని చెప్తున్నా, మరోపక్క రైస్‌మిల్లర్లు, ఐకేపీ సిబ్బంది కుమ్మక్కై రైతులను నిండా ముంచుతున్నారన్నారు.ఐకేపీ కేంద్రాల్లో ఒక్కో బస్తాకు 40 కిలోల 600 గ్రాములు ధాన్యాన్ని తూకం వేయాల్సి ఉండగా సిబ్బంది 42 కిలోల వరకు తూకం వేసి రైతులకు నష్టం కలిగిస్తున్నారన్నారు. కాంటావేసిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు తరలిస్తే అక్కడ తరుగు పేరుతో రైస్ మిల్లర్లు ఒక్కో లారీకి 6 నుండి 8 క్వింటాళ్ల ధాన్యాన్ని తీసివేస్తుండడంతో రైతులు నష్టపోతున్నారని తెలిపారు.ఐకేపీకేంద్రాలను పర్యవేక్షించాల్సిన అధికారులు జరుగుతున్న మోసాన్ని గ్రహించిన,కమీషన్లకు ఆశపడి చూసి చూడనట్టు వ్యవహరిస్తుండడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తరుగు పేరిట రైతులను ఇబ్బంది పెడుతున రైస్‌మిల్లర్లయాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు గాజుల మహేందర్ ,నారాయణదాసు నాగరాజు, సాయి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-తిరుమలగిరి

లయన్స్ క్లబ్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం దాత లయన్ మార్గం ప్రేమలత ప్రభాకర్ పుట్టినరోజు సందర్భంగా ఫణిగిరి అనాథాశ్రమంలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమం, వాటర్ ట్యాంక్, పైపులు, నల్లాలు, సింక్‌ను బహూ కరించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామ చంద్రన్‌గౌడ్, కార్యదర్శి ఐత శ్రీనివాస్, ట్రెజరర్ డాక్టర్ సురేష్‌కుమార్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, డీసీ కందుకూరి సూర్యం, గణేష్, గిరిగౌడ్, లయన్ సుందర్, పద్మారెడ్డి, అడ్వకేట్ నాగరాజు, ఆశ్రమ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-చింతలపాలెం

ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి వీఆర్ఏలు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో వీఆర్ఏ లు అంగరాజు కొండలు, ఏలియా, తోకల నాగేశ్వరరావు, వీరబాబు, నాగరాజు, కాశయ్య, నరసింహారావు, మట్టయ్య, పుష్పలత, సలో మి,కౌసల్య పాల్గొన్నారు.



చింతలపాలెంలో..

అర్వపల్లి : వీఆర్ఏలకు పే స్కేల్ ఆమోదించిన సందర్భంగా మండలంలో తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్ఏలు సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చేడే అశోక్‌కుమార్, ఉపాధ్యక్షురాలు పగిల సంధ్య,మద్దూరి ఆనందం, రెంటాలసందయ్య, చింతల వీరయ్య, సలీంపాషా, నర్సింగ్‌విజయ్, నల్లమోద వీరేష్, బానోతు కవిత, శ్రీను, నవ్య, పుల్లమ్మ, ఫరీదా,సుభద్ర, రాములమ్మ, సౌజన్య,సరిత, శివ,శోభ పాల్గొన్నారు.

సుందరయ్య ఆశయ సాధన కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-పాలకవీడు

పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధన కోసం పనిచేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అనంతప్రకాష్ పిలుపునిచ్చారు.ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్యసమరయోధుడు, దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత సుందరయ్య 38వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ పగడాల మట్టేష్,ఎంపీటీసీ



హుజూర్‌నగర్‌లో...

దొంగల వెంకటయ్య, సీపీఐ(ఎం) మండల నాయకులు మాతంగి ఏసురత్నం, ఆర్లపూడి వీరభద్రం, నాయకులు మీసాల చంటి, వంటెపాక చంద్రయ్య, పొదిల అంజి తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : ఆదర్శ మార్క్సిస్ట్ ఉద్యమ కెరటం సుందరయ్య అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు.మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ భారత దేశంలో కమ్యూనిస్టు ఉద్యమంను నిర్మించడంలో ఆయన కృషి మరువలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు మీగడరాములు, చందాల భిక్షం, పిన్నపురెడ్డి



నాగారంలో..

వెంకటరెడ్డి, నాయకులు అన్నపునేని మాధవరావు, ఆవులసైదులు, వెంకటరెడ్డి, నాగ రాజు, వెంకన్న, సైదులు, అంజయ్యలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

మేళ్ళచెర్వు : మండలకేంద్రంలో సీపీఐ(ఎం) మండలకమిటీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి ఆ పార్టీ మండలకార్యదర్శి వట్టెపుసైదులు పూలమాలలేసి నివాళులర్పించారు.



పాలకవీడులో...

సుందరయ్య ఆశయ సాధన కోసం ఎర్రజెండా నీడలో కృషిచేయాలని కోరారు.

మోతె: నడిగూడెం మండలకేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కోట్ల శ్రీనివాస్,బీరవెల్లి సుధాకర్‌రెడ్డి,కాసాని కిశోర్, అనంతుల కృష్ణయ్య,మల్లవెంకన్న, నాగార్జున, శ్యామ్, తిరుపతయ్య పాల్గొన్నారు.

కోదాడరూరల్ :ప్రజా ఉద్యమనాయకుడు ప్రజల మనిషి ఆదర్శవంతమైన నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య జీవితం అందరికీ ఆదర్శవంతమైందని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు, జుట్టుకొండ బసవయ్య అన్నారు.పట్టణంలోని హమాలీ అడ్డా వద్ద పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా



కోదాడలో...

వారి చిత్రపటానికి పూలమాలలేసి జోహార్లర్పించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, షేక్‌రెహమాన్, వెంకటేశ్వర్లు, వెంకన్న, ఉపేందర్, సత్తిరెడ్డి ,శ్రీను, రాంబాబు

నాగారం: నాగారం మండలకేంద్రంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి వేడుకలను సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలకార్యదర్శి కడియంకుమార్, మండల నాయకులు జి.వెంకటేశ్వర్లు, రామదాసు, భిక్షం, సన, తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ :మండలపరిధిలోని చీదెళ్ల గ్రామంలో సుందరయ్యవర్ధంతిని సీపీఐ(ఎం) నాయకులు గుర్రం గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, కొండమీది రాములు, నలబోలు గోపిరెడ్డి, గుడుపూరి వీరయ్య, చిన్నపంగి వెంకన్న, కొండమీది గోపయ్య, కొండమీది పిచ్చయ్య, లచ్చిమల్ల సైదులు, కొండమీది నరేందర్, కొండమీది బన్నీ, కామల సైదులు, సైదులు, చినపంగి గోపి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి:ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు,స్వాతంత్ర్యసమరయోధుడు సుందరయ్య వేడుకలను తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో,మండలకేంద్రంలోని పూలే చౌరస్తాలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ



తిరుమలగిరిలో...

మహాసభల రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమన్న, రాయల రాజుకుమార్, మామిడాల సర్పంచ్ బెడిద కర్నాకర్, సంకేపల్లి సత్యనారాయణరెడ్డి, మిట్టపల్లి లక్ష్మి, వనంసోమయ్య, త్రిపురాల సోమయ్య, పోరెల్ల సోమయ్య, పోతరాజు వెంకటయ్య, కడారి సోమయ్య, పులిమామిడి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: పట్టణంలోని బీఆర్‌టీయూ అనుబంధ సంఘం రైస్‌మిల్లు డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్మిక సంఘం అధ్యక్షుడు ఉపేందర్, పట్టణ అధ్యక్షుడు చింతకాయల మల్లయ్య, రైస్‌మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సెలగాలి సైదులు, కార్యదర్శి ఎర్రయ్య,



మేళ్లచెర్వులో..

లింగయ్య, బ్రహ్మం, రెడతి వెంకన్న, బాజీ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సైదులు కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మఠంపల్లి

మండలకేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యుడు పొదిలి సైదులు కుటుంబానికి ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈకార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ధీరావత్ రవినాయక్, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండునాయక్,మండలకార్యదర్శి మాలోత్ బాలునాయక్, సీనియర్ నాయకులు ఎస్.జగన్మోహన్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు కంటూ కోటయ్య, జాల తిరుపతయ్య,రమావత్ వినోద్‌నాయక్, భూక్యాశంభయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని రెడ్లకుంట గ్రామం నుండి బీఆర్ఎస్‌కు చెందిన యాదవ సామాజిక వర్గానికి చెందిన మూడు కుటుంబాలకు చెందిన 20 మంది గ్రామస్తులు కాంగ్రెస్‌లో చేరారు.శుక్రవారం పట్టణంలోని గునగుంట్ల ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కాంగ్రెస్ సన్నాహక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి సమక్షంలో వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.పార్టీలో చేరిన వారు అమరబోయిన వెంకటేశ్వర్లుయాదవ్, మెండే చిన్న శ్రీనివాస్‌యాదవ్, అమరబోయిన రాముడుయాదవ్ ఇంకా పలువురు నాయకులు ఉన్నారు. అనంతరం గుడిబండ గ్రామానికి చెందిన బీజేపీకి చెందిన ఎరగాని నాగేశ్వరరావు కాంగ్రెస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్‌రెడ్డి, గంగవరపు లక్ష్మణ్‌రావు, రేపూరి వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌ను విజయవంతం చేయండి

నవతెలంగాణ-కోదాడరూరల్

మున్సిపాలిటీ పరిధిలోని నిర్వహిస్తున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌ను విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి శుక్రవారం కోరారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశముల మేరకు రానున్న వర్షాకాలం దృష్ట్యా ముందస్తు చర్యలలో భాగంగా అన్ని పట్టణాలలోని వార్డుల యందు వివిధ పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించేందుకు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ఈనెల 19వ తేదీ నుండి 27వ తేదీ (8 రోజులు) నిర్వహిస్తారన్నారు.దీనిలో భాగంగా శుక్రవారం 6,12,16,20,21,26 వార్డులలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కింద మురికికాలువలు శుభ్రం చేయడం, రోడ్లపై చెత్త చెదారం, మట్టికుప్పలు, కంపచెట్లు తొలగించడం వంటి పనులను చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు యాదగిరి, కౌన్సిలర్లు , కోఆప్షన్ సభ్యులు, సంబంధిత జవాన్లు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ ఉపకారవేతనాలకు మోడల్‌స్కూల్ విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీ పరిధిలోని అనంతారంలో గల మోడల్ స్కూల్ విద్యార్థులు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎన్ఎంఎంఎస్‌నకు నలుగురు ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ వేముల బాలరాజు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాలకు చెందిన చిన్నూరి సౌమ్యబాయ్, బాకీ శ్రీవల్లి, ధరావత్ భానుప్రియ,కోటమర్తి ఏకస్వామి ఎంపికయ్యారన్నారు.ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి రూ.12 వేల చొప్పున 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు ఉపకార వేతనం పొందుతారని తెలిపారు.ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు అభినందించారు.

కౌన్సిల్ సమావేశంను బహిష్కరించిన కౌన్సిలర్లు

- కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన
- అభివృద్ధి పనుల్లో చైర్మెన్, కమిషనర్ ప్రోటోకాల్ పాటించలేదని ఆవేదన

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నందికొండ మున్సిపాలిటీలో శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశాన్ని నందికొండ బీఆర్ఎస్ కౌన్సిలర్లు బహిష్కరించారు. సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించడం ఈ నెలలో రెండవ సారి కావడం విశేషం. మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్ ఏకపక్ష నిర్ణయాలకు నందికొండ మున్సిపాలిటీలో ఇటీవల సీసీ రోడ్ల ప్రారంభోత్సవ శిలాఫలకాలపై దళితులమైన తమ పేర్లు పెట్టలేదని ఆవేదనతో సర్వసభ్య సమావేశాన్ని అధికార పార్టీకి చెందిన ఐదుగురు కౌన్సిలర్లు భహిష్కరించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసనకు దిగారు. తదనంతరం విలేకరుల సమావేశంలో మహిళ కౌన్సిలర్లు నాగ శిరీష, ఆదాసు నాగరాణి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నందికొండ మున్సిపాలిటీని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని 9 కోట్ల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి అభివృద్ధి పథంలో తీసుకెళ్తుంటే కొంతమంది దళితులను అవమానపరిచే విధంగా 1వ వార్డు నుండి 6 వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణ శిలాఫలకంపై దళితులమైన తమ పేర్లు పెట్టకుండా తమకు అనువైన వారి పేర్లు పెట్టుకున్నారని, కేవలం దళితులం అయినందునే శిలాఫలకంపై తమ పేర్లు రాయలేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శిలాఫలకాలపై తమ పేర్లు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని, లేదంటే కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరిస్తూనే ఉంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ, హీరేకార్ రమేష్ జి, మంగత నాయక్, బీఆర్ఎస్ నాయకులు మోహన్ నాయక్, ఆదాసు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

దళిత మహిళ దేగల నాగ శిరీష పేరు లేకపోవడం బాధాకరం

కౌన్సిలర్ రమేష్ జి

ఇటీవల ఎమ్మెల్యే ప్రారంభించిన శిలాఫలకాలపై 3వ వార్డు దళిత మహిళ కౌన్సిలర్ దేగల నాగ శిరీష పేరు లేకపోవడం చాలా బాధాకరమని, ఇందుకు నిరసనగా సమావేశాన్ని బహిష్కరించామని, కారణం ఏమైనా కలెక్టర్ స్పందించి శిలాఫలకాలపై దళిత మహిళ పేర్లు పెట్టే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

చైర్పర్సన్, కౌన్సిలర్లు గైర్హాజరుతో సమావేశం వాయిదా

కమిషనర్ రవీందర్‌రెడ్డి

నందికొండ మున్సిపల్ చైర్పర్సన్ అనూషరెడ్డి, మిగతా కౌన్సిలర్లు వ్యక్తిగత కారణాలతో హాజరుకాకపోవడంతో కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేసినట్టు తెలిపారు. సమావేశం సజావుగా సాగిందని, మిగతా సభ్యులు గైర్హాజరుతో తీర్మానాలను ప్రవేశ పెట్టలేదని, మరో మారు సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. శిలాఫలకంపై మహిళ కౌన్సిలర్ పేరు పెట్టక పోవడాన్ని స్పందిస్తూ పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

నేడు సాయిబాబా ఆలయం 16వ వార్షికోత్సవం వేడుకలు

- సకల వసతి సౌకర్యాలు ఏర్పాటు

నవతెలంగాణ-చింతపల్లి

నేటి నుంచి మూడు రోజుల వరకు చింతపల్లి సాయిబాబా సన్నిధిలో 16వ వార్షికోత్సవ మహోత్సవాలను నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. గత 15 సంవత్సరాల నుండి హైదరాబాదు నాగార్జునసాగర్ ప్రధాన రహదారి ప్రక్కన చింతపల్లి మండల కేంద్రంలో కొలువుతీరిన సాయిబాబా ఆలయం ఎంతో మానవతంగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు. సాయినాధుడు ఎంతోమంది భక్తులను ఆకట్టుకుంటున్నాడని ఆనాటి నుండి నేటి వరకు ప్రతి సంవత్సరం సాయి సన్నిధిలో మే చివరి మాసంలో వేలాది మంది భక్తులు పాల్గొని స్వామి వారి వేడుకలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ. అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా వార్షికోత్సవ మహాసభలను కనుల పండుగ నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సకల సౌకర్యాలు సమకూర్చారు. 21వ తేదీన వేద స్వస్తి గన్మాంక పూజలు ప్రాత రోశాసన వాస్తు హెూమం సుబ్రహ్మణ్యేశ్వర మూలమంత్రం, వాహనం దంపతులచే సామూహిక పూజ మహెూత్సవం అనంతరం శ్రీ దేవసేన సమీర సుబ్రహ్మణ్యస్వామి స్వామి దివ్య కళ్యాణ మహెూత్సవం జరపనున్నారు. 22వ తేదీన స్వామి సన్నిధిలో జరుగు నిత్యసేవతో పాటు మహా మృత్యుంజయ పాశుపత రుద్ర వాహనం మహా పూర్ణాహుతి దత్తాత్రేయ విఘ్నేశ్వర సరస్వతి కాశీ విఘ్నేశ్వర స్వామి విగ్రహాలకు ఏకాదశ రుద్ర సాహితి అష్టోత్తర కళాభిషేకం హారతి మహా మంత్రపుష్పం నిర్వహిస్తారు.

అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం

మంచి కంటే ధనంజయ ఆలయ కమిటీ చైర్మెన్ చింతపల్లి సాయి సన్నిధి

ఈనెల 20 నుంచి 23 వరకు 16వ వార్షికోత్సవాలను నిర్వహించేందుకు ఆలయంలో సకల వసతి సౌకర్యాలు ఏర్పాటు చేసి పూర్తిగా కంప్లీట్ చేశాం. ఈ కార్యక్రమాలకు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండే కాకుండా తదితర రాష్ట్రాల నుండి ముఖ్య నేతలు వచ్చి సాయి ఆశీస్సులు పొందుతారు.



నాంపల్లి

కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

సీఎం కేసీఆర్ వీఆర్ఏల ఆకాంక్ష పేస్కేల్ జీవో జారీ చేసినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ మండల వీఆర్ఏలు శుక్రవారం ఎమ్మార్వో ఆఫీస్ ముందు సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ హక్కుల సాధన సమితి రాష్ట్ర కో కన్వీనర్ కిలారి దుర్గాప్రసాద్, కొర్ర బాలాజీ, భవాని, నరసింహ, లింగంపల్లి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : వీఆర్ఏలకు పే స్కేల్ అమలు పరుస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి శుక్రవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మండల పరిధిలో పనిచేస్తున్న వీఆర్ఏలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల వీఆర్ఏ సంఘం అధ్యక్షులు జొన్నలగడ్డ సైదులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ పాషా, రామాంజి, నరేష్, బండి సావిత్రి, భాస్కర్ పాల్గొన్నారు.

మర్రిగూడ : మర్రిగూడ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం వివిధ గ్రామాల వీఆర్ఏలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏలను రెగ్యులరైజ్ చేసేందుకు ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు పిట్టల పాండు, బుచ్చయ్య, జంగయ్య లాలయ్య, సాయిలు, ఎద్దులు, సుగుణమ్మ, అలివేలు, మంగమ్మ, రాములు తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు వీఆర్ఏలకు ఇచ్చిన హామీ మేరకు గురువారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో వీఆర్ఏలను రెగ్యులర్ చేస్తున్నట్టుగా ఆమోదించిన సందర్భంగా నాంపల్లి మండల కేంద్రంలో వీఆర్ఏలు ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు మేడిపల్లి వెంకటయ్య, చంద్రయ్య, యాదగిరి, జంగయ్య, నవీన, వెంకటయ్య, శ్రీను, గోవర్ధన్, ముత్తయ్య, పుష్పలీల, మల్లేష్, అంజి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి ఆసరా పింఛన్ల పంపిణీ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల అందించే వృద్ధాప్య, వితంతు, వికలాంగుల, చేనేత, గీత, పింఛన్లను తపాలా శాఖ ద్వారా నేటి నుండి ఈనెల 25వ తేదీ వరకు పంపిణీ చేయనున్నట్టు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారిని కాళిందిని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పింఛన్‌దారులు సూచించిన తేదీలోగా పింఛన్లను పొందాలని తెలిపారు.

జూన్ 8 నుండి చేపల పండుగ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జూన్ 8 నుండి 10వ తేదీ వరకు జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాలలో చేపల పండుగను నిర్వహిస్తున్నట్టు జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం.వెంకయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ చేపల పండుగలో 20 స్టాళ్లు నిర్వహించబడతాయని ఇందులో చేపలతో చేసిన వంటకాలను విక్రయిస్తారని తెలిపారు. స్టాళ్లను నిర్వహించుకోవడానికి చేపలు, రొయ్యల వంటకాలలో అనుభవం కలవారు జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.



దేవరకొండ

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

- ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన పోలీసులు

నవతెలంగాణ-దేవరకొండ

నల్లగొండ జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు శుక్రవారం పట్టణంలోని ఫర్టిలైజర్ షాప్‌లను దేవరకొండ సీఐ ఎం.శంకర్ మరియు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ రవి కుమార్ తో ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. స్టాక్ రిపోర్ట్, బిల్ బుక్స్, ఇన్వాయిస్‌లను చెక్ చేశారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినా, డేట్ అయిపోయిన విత్తనాలు అమ్మినా, మరేవిధంగా అయినా రైతులను మోసం చేసే వారిమీద చట్టప్రకారంగా కఠిన చర్యలు తీసుకొంటామని సీఐ తెలిపారు .నకిలీ విత్తనాలు అమ్మిన వారి షాపు లైసెన్స్ ను రద్దు చేస్తూ, వారిమీద క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు . గతంలో నకిలీ విత్తనాలు అమ్ముతూ దొరికిన వారిమీద కూడా నిరంతర నిఘా కొనసాగుతుందని, వారు మళ్ళీ నకిలీ విత్తనాలు అమ్మినట్టు రుజువు అయితే వారి మీద పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

చిట్యాలటౌన్ : వాన కాలంలో చిట్యాల మండలంలోని రైతులందరికీ 100శాతం నాణ్యమైన విత్తనాలు అందే విధంగా చర్యలు తీసుకోవడానికి వ్యవసాయ శాఖ అధికారులు పోలీస్ యంత్రాంగంతో కలిసి పనిచేస్తున్నట్టు, నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు తెలిపారు. శుక్రవారం చిట్యాలలోని పలు ఫెర్టిలైజర్ షాపులను ఎస్సై ధర్మతో ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నకిలీ విత్తనాల బారిన పడకుండా ఉండడానికి టాస్క్ ఫోర్స్ టీం చిట్యాల మండలంలో పనిచేస్తుందని తెలిపారు. నాణ్యమైన విత్తనాల పూర్తి వివరాలను రైతులు తమ సమీపంలోని రైతు వేదికలలోని ఏఈఓలను సంప్రదించి తెలుసుకోవచ్చు అని తెలిపారు.

మర్రిగూడ : మర్రిగూడ మండల కేంద్రంలోని మన గ్రోమోర్, శ్రీ వెంకటేశ్వర ఫెర్టిలైజర్, సీడ్స్ షాప్‌ల నందు శుక్రవారం మండల వ్యవసాయశాఖ అధికారి ఆవుల స్పందన, ఎస్సై రంగారెడ్డి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్లు నాణ్యమైన పత్తి విత్తనాలను రైతులకు విక్రయించాలన్నారు.అదే మాదిరిగా రైతులు కూడా ప్రభుత్వ లైసెన్స్ ఉన్న ఫర్టిలైజర్ షాపులలోని విత్తనాలను విక్రయించాలని, విక్రయించిన తర్వాత బిల్లులను తప్పనిసరిగా తీసుకోవాలని ఆ బిల్లులను సీజన్ అయిపోయేంతవరకు భద్రపరచుకోవాలని సూచించారు. లైసెన్స్ లేకుండా విత్తనాలను విక్రయిస్తే పీడీ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

నాంపల్లి : రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం నాంపల్లి మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ అండ్ సీడ్స్ దుకాణాలను స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆవుల నాగరాజుతో కలిసి ఆయన తనిఖీ చేశారు. విత్తనాల విక్రయదారులు ప్రభుత్వ అనుమతి పొందిన కంపెనీల విత్తనాలను మాత్రమే అమ్మాలన్నారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు అడిగి బిల్లులు తీసుకోవాలని, విక్రయదారులు కూడా విధిగా రైతులకు బిల్లులు ఇవ్వాలని తెలియజేశారు. రైతులు ప్రభుత్వ అనుమతి పొందిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని మధ్యవర్తులు తెచ్చి ఇచ్చే విత్తనాలలో నకిలీ విత్తనాలు ఉండే అవకాశం ఉంటుంది గనుక అలాంటివి కొనుగోలు చేసి నష్టపోవద్దని సూచించారు.

నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం

నవతెలంగాణ-మాడుగులపల్లి

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు ఎక్కడఉన్న ఏమి చేస్తున్న ఎలాంటి కంటి సమస్యలు ఎదుర్కొంటున్న పైసఖర్చులేకుండా అత్యున్నత నాణ్యత కలిగిన వైద్యం అందు బాటులోకి తేవడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కంటివెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని పోరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ పోరెడ్డి కోటిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పోరెడ్డిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన తెలంగాణ కంటి వెలుగు ఉచిత కంటి పరీక్షా కేంద్రాన్ని మండల ప్రజా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటిరెడ్డి మాట్లాడారు. నాలుగు రోజుల పాటు గ్రామంలో నిర్వహించే కంటి వెలుగు ఉచిత పరీక్షా శిబిరంలో అవసరమైన మందులు కళ్లద్దాలను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బట్ట విక్రమ్, పోరెడ్డి దుర్గారెడ్డి, పోరెడ్డి వెంకట్ రెడ్డి, పోరెడ్డి ఇంద్రారెడ్డి, నరేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, కంటి వెలుగు వైద్యాధికారి సంధ్య, సిబ్బంది నాగరాణి, సోనియాసర్వత్, మహమ్మద్ ఫయాజ్, సూపర్ వైజర్ వై.రాణి, సులోచన, రమణి లతో పాటు ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పోతునూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వరరావు నాయనమ్మ లక్ష్మిదేవమ్మ ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించారు. శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి కుటుంబాన్ని ఎమ్మెల్యే భగత్ పరామర్శించారు. ఈ కార్యక్రమం లో పాక్స్ చైర్మన్ గుంటుక వెంకటరెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గజ్జల లింగారెడ్డి, ఎంపీటీసీ లక్ష్మమ్మ వెంకటయ్య,మార్కెట్ డైరెక్టర్ పొదిల్ల శ్రీను, ఉప సర్పంచ్ లక్ష్మి జనార్ధన్‌రావు, నాయకులు పెండ్యాల వెంకటేశ్వర్ రావు, రామారావు, నర్సింహ రావు, తదితరులు పాల్గొన్నారు.

మేరీ లైఫ్ కార్యక్రమంపై అవగాహన

నవతెలంగాణ-పెద్దవూర

ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన మేరీ లైఫ్ కార్యక్రమంపై శుక్రవారం చలకుర్తి సెక్టార్ పరిధిలోని హిల్ కాలనీ అంగన్‌వాడి కేంద్రంలో జిల్లా అధికారి రోజా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలంటే సురక్షితమైన తాగునీళ్లు, కమ్యూనిటీ వాటర్ బాడీస్, కలాను గుణంగా ఆహార పదార్థాలు సేవించాలన్నారు. ఔషధ మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలు చేపట్టుకోవాలన్నారు. ప్లాస్టిక్ వాడకం తగించు కోవాలని క్లీన్ అఫ్ డ్రైవ్ లో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ గౌసియా బేగం,అంగన్‌వాడి టీచర్ రాజేశ్వరి, ఆయా ముత్యాలమ్మ, ప్రియాంక, సుజాత తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగును ప్రారంభించిన లక్ష్మణ్

నవతెలంగాణ -చౌటుప్పల్

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని 17వ వార్డులో సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కండ్లఅద్దాలు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మనీషా, నాయకులు ఖయ్యూంపాషా, వెల్తురి గంగయ్య, గంట శంకర్‌రెడ్డి, మనోజు, యాదగిరి, పద్మ, అనిత, స్వాతి, శోభ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : 18 ఏండ్లు పైబడిన వారందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని పల్లె దావఖానా డాక్టర్ భరత్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొలనుపాక గ్రామంలో నిర్వహించిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో ఆచప మాట్లాడుతూ గ్రామంలో 1350 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారన్నారు. రీడింగ్ అద్దాలు 192 మందికి పంపిణీ చేశామని పేర్కొన్నారు. గ్రామంలో 202 మందికి కంటి అద్దాలు అందజేశామన్నారు. 42 మంది ఆర్డర్ చేయించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ పెద్దలక్ష్మి ,ఏఎన్ఎం సునీత ,సూపర్వైజర్ సురేష్ ,ఆశ వర్కర్లు లలిత ,స్వరూప, పావని, నీలవేణి ,కవిత ,మాధవి సిబ్బంది కళ్యాణి ,మధు తదితరులు పాల్గొన్నారు.



వీఆర్ఏ రాములుకు నివాళులు

నవతెలంగాణ- అడ్డగూడూర్

మండలం పరిధిలోని బొడ్డుగూడెం గ్రామ వీఆర్ఏ రేఖల రాములు శుక్రవారం ఉదయం మృతిచెందాడు. స్థానిక అడ్డగూడూర్ తహసీల్దార్ దశరథ నాయక్ రాములు మృతదేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించారు. సంతాపం ప్రకటించిన వారిలో డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ ,ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర వీఆర్ఏ హక్కుల సాధన సమితి రాష్ట్ర కో కన్వీనర్ దాసరి వీరన్న , అడ్డగూడూర్ మండల అధ్యక్షులు మేకల యాదగిరి ,ఉపాధ్యక్షులు బందెల విరస్వామి,ప్రధాన కార్యదర్శి ఈదుల బాలస్వామి,కోశాధికారి చిత్తలూరి స్వామి,విఆర్ఏ లు నరేష్,మాధవి తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలోచేరికలు

నవతెలంగాణ -తుర్కపల్లి

తుర్కపల్లి మండలం దత్తాయ పల్లి గ్రామానికి చెందిన బీజేపీకి చెందిన యువకులు శుక్రవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ ,ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సోమోల వెంకటేశం, సర్పంచ్ బిచ్చు నాయక్, నాయకులు బో రెడ్డి మహిపాల్ రెడ్డి రాజేష్ నాయక్, ఐలయ్య, వార్డు సభ్యుడు ఆకుల సతీష్ ,కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులుగా వెంకటేష్

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులుగా గుజ్జ గ్రామానికి చెందిన ఎర్ర వెంకటేశంను ఎన్నుకున్నారు. శుక్రవారంమండలకేంద్రంలో నియామక పత్రాన్ని చలమల్ల కృష్ణారెడ్డి అందజేశారు. తన ఎంపికకు సహకరించిన టీ పీసీసీ కార్యదర్శి చలమల్ల క్రిష్ణారెడ్డి, మండల కమిటీ అధ్యక్షులు ఏపూరి సతీష్ ,తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ,కాలేజ్ లో ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కోసం విద్యార్థులు ఈనెల 25 లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఆశీర్వాదం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ 40,బైపిసి 40,సీఈసీ 40,ఎంఈసి 40 చొప్పున 160 మంది విద్యార్థులకు ప్రవేశం పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. sms.cgg.gov.in ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు.

పల్లెలకు పాకిన బెట్టింగ్

- బెట్టింగ్ పెట్టి అప్పులపాలవుతున్న యువకులు

నవతెలంగాణ- ఆలేరురూరల్



వేసవికాలం వచ్చిందంటే చాలు నలుగురు యువకులు అందరు కలిసి కాయ్ రాజా కాయ్ అంటున్నారు. మార్చి 31న ప్రారంభమైన క్రికెట్ వేడుకల మ్యాచులపై ప్రజలకు ఉన్న క్రేజీ ని సొమ్ము చేసుకునేందుకు చాలామంది బెట్టింగ్ నిర్వాహకులు బెట్టింగులకు పాల్పడుతున్నారు. బెట్టింగ్ మాయలో పడి మరికొందరు సొమ్ము కూడబెట్టుకుంటుంటే ఇంకొందరు సర్వం కోల్పోతున్నారు. ఒకప్పుడు ధనవంతులకు పెద్ద పెద్ద పట్టణాలలో ఉండే రియాల్టర్ వ్యాపారులకు క్రికెట్ బెట్టింగ్ నడిచేది ఇప్పుడు అక్కడ ఇక్కడ అని తేడా లేకుండా పల్లెల్లోకి వచ్చి పేదలను పీడిస్తుంది. మండలంలోని గుండ్లగూడెం ,మందనపల్లి,పటేల్ గూడం చుట్టుపక్క గ్రామాలలో క్రికెట్ బెట్టింగ్ జోరుగా జరుగుతుంది. ఇందులో చాలామంది విద్యార్థులు, ఉద్యోగులు వ్యాపారం చేసేవారు బెట్టింగులు కడుతున్నారు. చాలామంది డబ్బులు సంపాదించుకునేందుకు ఒక పనిగా నిర్ణయించుకొని ఆట ఆడుతున్న సమయంలో బాల్ టు బాల్ చాలెంజిగా తీసుకొని బెట్టింగ్ కడుతున్నారు. ఇందులో చాలామంది బాధితుల లక్షలాది రూపాయలు పోయి వీధిన పడుతున్నారు . కొందరు మాత్రం పోయిన చోట వెతుక్కోవాలని అప్పులు చేసి మరి బెట్టింగులు పెడుతూ మరింత అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారు గతంలో జరిగిన ఐపీఎల్ సీజన్‌లో ఎన్నో కుటుంబాలు ఈ సరదాకు నష్టపోయాయి. మే 28న ఐపీఎల్ మ్యాచ్ ముగియ ఉండడంతో ఇంకా ఎక్కువ బెట్టింగ్ జరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రూ.1000 నుండి లక్షల్లో బెట్టింగ్ కడుతున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా పోలీసులు ఈ దందాపై దృష్టి సాధించాలని ప్రజలు కోరుతున్నారు.

రేవంత్ రెడ్డి భేషరత్‌గా క్షమాపణ చెప్పాలి



నవతెలంగాణ- భువనగిరిరూరల్

తలసానిశ్రీనివాస్ యాదవ్‌తో పాటు యాదవ కుర్మలను , రైతాంగాన్ని కించపరిచే విధంగా వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేవిధంగా మాట్లాడిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని యాదవ్ సంఘం రాష్ట్ర నాయకులు కడారి అంజయ్య యాదవ్, తొట్ల స్వామి యాదవ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రైతు బజార్ వద్ద యాదవ, కుర్మ జేఏసీ ఆద్వర్యంలో జిల్లా అధ్యక్షులు గుండబోయిన అయోధ్య యాదవ్ అధ్యక్షతన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి దేశంలో నాగరికతకు వ్యవసాయమే మూలమని, మొదట దున్నపోతులతో చేశారని దున్నపోతులు బర్రెలు, ఎద్దులు, ఆవులు, భారతీయ సంస్కృతిలో భాగమని పేర్కొన్నారు. ఈ దేశంలో యాదవులు పశు పాలనా ద్వారా పాలు పెరుగు వెన్న నెయ్యి సమాజానికి అందిచారని అన్నారు. పేడను ఎరువుగా మార్చి వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేశారని రేవంత్ రెడ్డి గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు జడ్పీటీసీ బీరు మల్లయ్య, శెట్టి బాలయ్య యాదవ్ , తలబోయిన గణేష్ యాదవ్, కోనపురి కవిత, యాదవ యూత్ జిల్లా అధ్యక్షులు నక్కల చిరంజీవి యాదవ్, పుట్ట వీరేష్ యాదవ్, గుండెబోయిన సురేష్ యాదవ్, కడారి పరమేష్, జంగా శ్రీను, ముఖ్యర్ల సతీష్, దేశాబోయిన సూర్య నారాయణ, ర్యకాల శ్రీను, చిందం మల్లికార్జున్,గోస శ్రీనివాస్, గుండెబోయిన నర్సింహా, రసాల ఐలేష్, శిరబోయిన వెంకటేష్, కొత్తపల్లి ఆనంద్, బత్కా అశోక్,సోము రమేష్ యాదవ్ పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణులకు సేవింగ్ ,కటింగ్ కిట్లు పంపిణీ

నవతెలంగాణ- తుర్కపల్లి



మండల కేంద్రంలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో నాయీబ్రాహ్మణులకు షేవింగ్, కటింగ్ కిట్లను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బీర్ల అయిలయ్య అందజేశారు. శుక్రవారం మండలకేంద్రంలో నాయీ బ్రాహ్మణులతో సమావేశం నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులకు ఏ కష్టం వచ్చిన నేను ముందు ఉంటానని తెలిపారు.35 కుటుంబాలకు కటింగ్,షేవింగ్ కీట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్ రెడ్డి ,సర్పంచ్ బిచ్చు నాయక్ ,మాజీ సర్పంచ్ సోమోల వెంకటేష్, వార్డు సభ్యుడు ఆకుల సతీష్ కుమార్, నాయకులు రాజేష్ నాయక్, ఐలయ్య ,హనుమంతరావు, హనుమంత రెడ్డి, తిరుమలాపూర్ ఉపసర్పంచ్ వెంకటేష్ , తదితరులు పాల్గొన్నారు.

అనిల్ కుమార్‌కు సన్మానం

నవతెలంగాణ -భువనగిరి



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం పట్టణానికి చెందిన ఏఆర్‌హెచ్‌సి అంబోజు అనిల్‌కుమార్‌ను ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. అనిల్ ఇండియా తరపున దక్షిణ కొరియా దేశంలో జరిగిన ఏషియన్ పసిఫిక్ మాస్టర్ గేమ్స్ 2023,800 మీ పరుగు పందెంలో పాల్గొని కాంస్య పతకం సాధించారు. 3000 మీ పరుగు పందెంలో పాల్గొని స్వర్ణ పథకం సాధించడం పట్ల ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మెన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఇంట్లో చోరీ

నవతెలంగాణ -ఆత్మకూర్ఎం

మండలంలోని లింగరాజుపల్లి గ్రామనికి చెందిన బొడిగె మానస ఇంటి ఆరుబయట నిద్రిస్తుండగా మెడలో ఉన్న రోల్డ్ గోల్డ్ ఆభరణాన్ని బంగారు ఆభరణమని గుర్తుతెలియని దొంగలు అపరించిన సంఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న ఎస్ఐ నాగరాజు మానస ఇంటికి వెళ్లి జరిగిన దొంగతనం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ ఐ నాగరాజు మాట్లాడుతూ మండలంలోని ప్రజలు ఎవరు కూడా ఆరుబయట, ఇండ్ల మిద్దెలపై నిద్రించకూడదని, తమ వ్యవసాయ బావుల వద్దకు ఒంటరిగా మహిళలు వెళ్ళవద్దు అని ఆయన చెప్పారు. ప్రజలు ఇండ్లలో పెద్ద మొత్తంలో డబ్బును, బంగారు ఆభరణాలు నిల్వ ఉండకుండా బ్యాంకులలో సొమ్ములను దాచుకోవాలని ఆయన అన్నారు. గ్రామాలలో ఎవరైనా అపరిచితుల వ్యక్తులు కనబడిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. దొంగలను నియంత్రించడంలో పోలీసులకు గ్రామాలలోని యువకులు సహకరించాలని ఆయన తెలిపారు.



ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా రాజు

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

భువనగిరి పట్టణ, మండల ఫొటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం స్థానిక పెంట రాములమ్మ గుడిలో ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షునిగా రావుల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా మాటూరి నరసింహ, కోశాధికారిగా కొత్త నగేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు భీమిడి మాధవ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దిడ్డికాడి రాము, పట్టణ సీనియర్ ఫోటోగ్రాఫర్స్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ- భువనగిరిరూరల్

జిల్లాకేంద్రంలోని రాయగిరిలోని సహృదయ అనాథ వృద్ధ ఆశ్రమం ఆధ్వర్యంలో శుక్రవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆ ఆశ్రమ టీమ్ సభ్యులు, వృద్ధులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీఓఏల సమ్మె

నవతెలంగాణ- నాంపల్లి

గ్రామ సంఘం సహాయకులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 33వ రోజు నాంపల్లి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు కొనసాగింది. ఈ కార్యక్రమంలో వీవోఏల మండల అధ్యక్షురాలు ఎస్.కె సైదా బేగం కార్యదర్శి, ఎస్.కె ఫర్హానా, చంద్రకళ, సుజాత, సౌమ్య, యాదమ్మ లలిత, మమత, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : మండల కేంద్రంలో వీఓఏలు చేస్తున్న సమ్మెలో మహిళలు శుక్రవారం బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. శిబిరాన్ని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు చిలుముల దుర్గయ్య సందర్శించి అక్కడ ఏర్పాటుచేసిన బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నాయని లక్ష్మి, కోశాధికారి పాతనబోయిన పద్మ, గౌరవ అధ్యక్షులు తరిబిక్షం, పాల్తి శంకర్‌నాయక్, సత్యనారాయణ, ధనలక్ష్మి, రాజేశ్వరి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని దామెర గ్రామానికి చెందిన నక్క శ్రీనివాస్ అనే నిరుపేద కుటుంబానికి చెందిన వికలాంగుడికి దీవెన ఫౌండేషన్ వారు ఒక నెల రోజులకు సరిపడా నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దామెర సర్పంచ్ దామెర యాదగిరి, ఫౌండేషన్ చైర్మెన్ బుషిపాక వెంకటయ్య, దీవెన ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

వనం పెద్ద అంజయ్య మృతి బాధాకరం

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలం మోదుగుల మల్లేపల్లి గ్రామానికి చెందిన వనం పెద్ద అంజయ్య అకాల మృతి బాధాకరమని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మోదుగుల మల్లేపల్లి గ్రామంలో పెద్ద అంజయ్య మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ముద్దం కృష్ణయ్య, చండూరు అబ్బయ్య, తమ్మడగోని జంగయ్య, వనం రాములు, సూరుగురి నర్సిహ్మా, తోకల సైదులు తదితరులున్నారు.

ఎమ్మెల్యేకు పెండ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి మండలంలోని పలువురు రాష్ట్ర, మండల, గ్రామ నాయకులు హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నివాసంలో ఆయనను కలిసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కంకణాల వెంక రెడ్డి, అండేకర్ అశోక్, అండేకార్ వెంకటేష్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

అధునాతన పద్ధతిలో అధిక లాభాలు

నవతెలంగాణ-వేములపల్లి

వ్యవసాయం లాభసాటిగా మారాలంటే అధునాతన పద్ధతులు ఉపయోగించుకోవాలని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ అసిస్టెంట్ మేనేజర్ పృధ్వీ రామ్ అన్నారు. గురువారం శెట్టిపాలెం గ్రామంలోని రైతు వేదిక ఆవరణలో మెట్ట వరి,డ్రమ్ సీడ్ పద్ధతిలో వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రెడ్డీస్ ఫౌండేషన్ అసిస్టెంట్ మేనేజర్ పృథ్వీ మాట్లాడుతూ వ్యవసాయం లాభసాటిగా మారటానికి రైతులు తక్కువ పెట్టుబడితో ,ఎక్కువ లాభాలు పొందేలా అదునాతన వ్యవసాయ పరికరాలను ఉపయోగించుకోవాలని అన్నారు. మెట్టవరి ,డ్రమ్ సీడ్ పద్ధతిలో ఖర్చు తక్కువతో , సమయాన్ని ఆదా చేసుకొవడంతో పాటు వ్యవసాయంలో పెట్టుబడి వ్యయం తగ్గి, చీడపీడలు తక్కువగా ఆశించడంతో పురుగుమందుల వ్యయం తగ్గుతుందని ఆయన తెలిపారు. మెట్టవరి, డ్రం సీడ్ పద్ధతిలో వ్యవసాయం చేయడంతో భూమి, పర్యావరణం ,సామాజికంగా, ఆర్థికంగా రైతులు అభివృద్ధి చెందుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నక్క శేఖర్, రెడ్డీస్ ఫౌండేషన్ సిబ్బంది సతీష్, సుబ్బు సింగ్, శ్రీకాంత్ ,కేశవ్, రమేష్ ,నాగయ్య, సైదులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

నవతెలంగాణ-వేములపల్లి

మండలంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన శశిధర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు . మండలంలో గత 15 రోజుల నుంచి మిషన్ భగీరథ నీరు రాక తాగడానికి నీరు లేక వేసవికాలంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కనీసం కొనుక్కొని తాగుదామన్నా నీరు దొరికే పరిస్థితి లేదన్నారు. కోట్ల రూపాయలు వెచ్చించి వేసిన పైపులైన్లు ట్యాంకులు వృధాగా పడి ఉన్నాయన్నారు. మండల వ్యాప్తంగా అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజా ప్రతినిధులు గాని అధికారులు ఏ మాత్రం నీటి సరఫరా పునరుద్ధరణ చేయుటకు తగిన చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికార యంత్రాంగం చొరవ తీసుకొని మిషన్ భగీరథ వాటర్ నీటి సరఫరాని పునరుద్ధరించాలన్నారు. పెరిగిన ఎండలతో దాంతో అల్లాడుతున్నారని ప్రజల దాహార్తిని తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగమణి, శ్రీదేవి, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాగతంగా బలోపేతంపై దృష్టి సారించాలి

- రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



రాష్ట్రంలో నవంబర్‌లో శాసనసభ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను సంస్థాగతంగా బలోపేతం చేయడంపై దృష్టి సారించాలని టీపీసీసీ మాజీ అధ్యక్షులు,నల్లగొండ ఎంపీ ఎన్.ఉత్తంకుమార్‌రెడ్డి అన్నారు .శుక్రవారం హుజూర్‌నగర్‌లోని గడ్డిరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన నియోజకవర్గ కాంగ్రెస్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలకు సెప్టెంబర్ నెలలో నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందన్నారు. బూత్ స్థాయిలో ప్రతి పదిమందితో కమిటీలు వేయాలని సూచించారు.నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో అవినీతి తారస్థాయికి చేరిందని గడిచిన 30 ఏండ్లలో తన రాజకీయ జీవితంలో ఏనాడు కూడా ఇటువంటి అవినీతి పనులు చూడలేదన్నారు.తాను రాష్ట్ర మంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు గుర్తుచేశారు .హుజూర్‌నగర్ పట్టణ పరిధిలో రూ.200 కోట్లతో గృహ నిర్మాణాలు చేపట్టి 80 శాతం పనులు పూర్తి చేయగా పెండింగ్ పనులను గడిచిన తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేయలేక పోయిందన్నారు.కాంగ్రెస్‌లో నిజాయతీగా పని చేసిన వారికి తప్పక గుర్తింపు లభిస్తుందన్నారు.రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.నియోజకవర్గంలో తాను 50 వేల మెజారిటీతో గెలుపొందడం ఖాయమని, తాను చెప్పిన మెజార్టీకి ఒక్క ఓటు తగ్గిన రాజకీయాల నుండి తప్పుకుంటానన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఉత్తమ్‌పద్మావతి,పార్లమెంటు ఇన్‌చార్జి ఎన్ నిరంజన్, టీపీసీసీ సభ్యులు దొంగరి వెంకటేశ్వర్లు,ఈడుపుగంటి సుబ్బారావు, నగేష్ ముదిరాజ్ , పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్,నాయకులు సామల శివారెడ్డి, ఎరగాని నాగన్నగౌడ్, ఎండి నిజాముద్దీన్, మంజీనాయక్, గోపాల్,మోతిలాల్ ,వెంకటరెడ్డి,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

సైదులుకు సన్మానం

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఈనెల 8న ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. కంటి వెలుగు కార్యక్రమంలో విధులు నిర్వహించిన సిబ్బందికి 12 రోజుల పాటు భోజన సదుపాయం కల్పించిన దాత పగడాల సైదులును కంటి వెలుగు సిబ్బంది, ఆశ వర్కర్లు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం మహా అద్భుతమైనదన్నారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు జోనల్ ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ భాస్కర్, సూపర్వైజర్ పి వెంకటేశ్వర్లు, కంటి డాక్టర్ పి. సుదర్శన్, హెల్త్ అసిస్టెంట్ బొడ్డుపల్లి సైదులు, కంటి వెలుగు డిఇఓ సరోజ, మండల ప్రధాన కేంద్ర ఆశ వర్కర్లు అనుముల ఎల్లమ్మ, నాగరాణి, వివిధ గ్రామాల ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణంలోని 17వ వార్డుకు చెందిన చెట్టుపల్లి సైదులు అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం టీపీసీసీ మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దహన సంస్కారాల నిమిత్తం రూ. 7000 ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, వంటెపాక అంబేద్కర్, వంటెపాక సతీష్, వంటెపాక నక్షత్, రఘు, మహేష్, పందిరి సతీష్ పాల్గొన్నారు.



నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

దామరచర్ల మండలం, వీర్లపాలెం గ్రామానికి సంబంధించి యాదాద్రి పవర్ ప్రాజెక్టులో భూమిని కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం వెంటనే చెల్లించి న్యాయం చేయాలని దామరచర్ల, వీర్లపాలెం సర్పంచులు బంటు కిరణ్, చెల్లా అంజిరెడ్డి డిమాండ్ చేశారు. యాదాద్రి పవర్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన బాధితులు జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టిన దీక్ష శుక్రవారానికి 5వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు వారు మద్దతు తెలిపి మాట్లాడారు. భూములు కోల్పోయిన దళిత, గిరిజన, యాదవులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పుట్టల గడ్డ సర్పంచ్ భాష్య నాయక్, బాధితులు మంద నాగేంద్రబాబు, బాలా చాకూరు అంజిబాబు, గ్రామ యువకులు పాల్గొన్నారు.



మర్రిగూడ

పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం), సీఐటీయూ మండల నాయకులు, నిరవధిక సమ్మె చేస్తున్న మండల ఐకేపీ వీఓఏలు సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, సహాయ కార్యదర్శి నీలకంఠం రాములు, మండల కమిటీ సభ్యులు కొట్టం యాదయ్య, మైల సత్తయ్య, గడగోటి వెంకటేష్, వీఓఏల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు రంగినేని చంద్రకళ, గంట మంజుల, పానుగంటి పద్మ, యాదవ రెడ్డి, యాస మానస, డబ్బు జ్యోతి, నక్క సిరియాల, బుగ్గ రాములు, విజయ, యాదమ్మ, శోభ, సుమలత, కరుణ సరిత, శిరీష, భాగ్యలక్ష్మి, కల్పన, యమున, వనజ, తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : సుందరయ్య ఆశయ సాధన కోసం పోరాటాలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య పిలుపునిచ్చారు. దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కార్మిక నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య 38 వ వర్ధంతి పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు బిజిలి లింగయ్య, నల్ల శ్రీను, బుడిగ వెంకటేష్, జ్యోతి, యాదమ్మ, విజయ, భాస్కర్, జానకిరామ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : తెలంగాణ సాయుధ పోరాట యోధులు మాజీ పార్లమెంట్ సభ్యులు పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి గట్టుప్పల మండల కేంద్రంలోని టౌన్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) గట్టుపల మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం టౌన్ కార్యదర్శి ఖమ్మం రాములు సిఐటియు మండల కార్యదర్శి కుక్కునూరు నగేష్ పెదగాని నరసింహ కర్నాటి వెంకటేశం కర్నాటి యాదయ్య దుబ్బాక శంకర్ వడ్డేపల్లి లక్ష్మయ్య పసుపుల చెన్నయ్య పసుపుల రాములు మొద్దు గాలయ్య బొబ్బల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా కాలనీలో చోరీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని కృష్ణ కాలనీలో గురువారం రాత్రి చోరీ జరిగింది. టూ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చిలుకూరు బాలకృష్ణ అనే వ్యక్తి వ్యక్తి గత పనులపై ఊరికి వెళ్లి శుక్రవారం ఉదయం వచ్చారు. ఇంటికి వచ్చే సరికి తలుపు తెరిచి ఉండడం తో పాటు బీరువాలో వస్తువులు చిందర వందరగా పడి ఉన్నాయి. బీరువాలో దాచి ఉంచిన 13తులాల బంగారం, రూ. 2లక్షల 50 వేల నగదు అపహరణకు గురయినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నర్సింహా రావు పేర్కొన్నారు.